తెలుగు దినపత్రిక
ప్రభాత
jayabheridaily.com
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 01
సంచిక : 58
పేజీలు : 4
వెల : 4
మల్కాజిగిరి
శుక్రవారం, 08-09-2023

జయభేరి దినపత్రిక, జయభేరి ఛానల్‌లో
నిఖార్సైన జర్నలిస్టులుగా నిలబడాలనుకుంటున్నారా?
అన్ని తరహా వార్తలు.. కథనాలు...
ఎలాంటి ఆంక్షలు లేకుండా రాయాలనుకుంటున్నారా?
మీ కలాలకు పదును పెట్టండి....
విలేకర్లు కావలెను
ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత
email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com
9391 544 889 call me

## చక్రబంధనంలో నయా ఢిల్లీ




**జయభేరి, న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7**

జీ20 సదస్సు నేపథ్యంలో దిల్లీ ఇప్పటికే భద్రతా వలయంలోకి జారుకుంది. ఈ నేపథ్యంలో ఈ నెల 9,10 తేదీల్లో ఏవి మూతపడి ఉంటాయి? ఏవి ఓపెన్గా ఉంటాయి? అన్న వివరాలను ఇక్కడ తెలుసుకోండి. జీ20 సదస్సు కోసం దేశ రాజధాని దిల్లీ సన్నద్ధమవుతోంది. ఈ నెల 9, 10 తేదీల్లో జరగనున్న ఈ ముఖ్యమైన ఈవెంట్ కోసం అధికారులు భారీ స్థాయిలో భద్రతా ఏర్పాట్లు చేశారు. దిల్లీ మొత్తం ఇప్పటికే భద్రతా వలయంలోకి జారుకుంది. ఈ రెండు రోజుల పాటు అనేక సేవలు స్తంభించిపోనున్నాయి. ఈ నేపథ్యంలో ఈ నెల 9,10 తేదీల్లో దిల్లీలో ఏవి ఓపెన్ ఉంటాయి? ఏవీ మూతపడి ఉంటాయి? వంటి వివరాలను ఇక్కడ మిగతా 2 లో

## జోగినిలుగా మారుతున్న యువత



**జయభేరి, కరీంనగర్, సెప్టెంబర్ 7**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ఆలయాన్ని దక్షిణ కాశిగా పిలుస్తుంటారు. ఈ ఆలయానికి వేయి సంవత్సరాల చరిత్ర ఉంది. నిత్యం ఆలయంలో భక్తుల రద్దీ ఉంటుంది. ప్రతి ఏటా భక్తుల సంఖ్య పెరుగుతునే ఉంది. ఈ ఆలయంలో శివపార్వతులకు ప్రత్యేక స్థానం ఉంది. గతంలో జోగినిగా మారి స్వామి వారికి అంకితమయ్యేవారు. అదే సమయంలో చాలా ఏళ్ల నుంచీ శివపార్వతులుగా మారుతున్నవారు ఉన్నారు. దాదాపు ప్రతి గ్రామంలో శివపార్వుతులు ఉంటారు. ఏమైనా అనారోగ్య నుంచి బయటపడితే శివపార్వతులగా మారుతుంటారు. దేవుడికి మొక్కుకొని మంచి జరిగితే శివపార్వతులగా మారుతారు. అటు.. మిగతా 2 లో

## సరోగసి పేరుతో అక్రమాలు



**జయభేరి, హైదరాబాద్, సెప్టెంబర్ 7**

హైదరాబాద్‌లో సరోగసి పేరుతో జరుగుతున్న అక్రమాలు మరోసారి వెలుగుచూశాయి. ఇక్కడ ఎప్పటి నుంచో అద్దె గర్భాల వ్యాపారం జరుగుతోంది. కేంద్రం నిషేధించినా అక్రమార్కులు.. సరోగసిని వ్యాపారాన్ని వదలడంలేదు. రాబడి వీపరీతం ఉంటుందని కనుక.. కాబట్టి గుట్టు చప్పుడుకాకుండా అద్దె గర్భధారణ అరేంజ్ చేస్తున్నాయి. ఇందులో ఎక్కువగా పేద మహిళలే టార్గెట్ చేస్తున్నారు. డబ్బు ఇస్తామని ఆశ చూపి వారిని... మిగతా 2 లో



# రాహుల్ జోడో యాత్ర 2.0కు రెడీ

2 లో

కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రకు శ్రీకారం చుట్టి సెప్టెంబర్ 7న ఏడాది పూర్తి. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు రాహుల్ గాంధీ 4 వేల కిలోమీటర్లకు పైగా పాదయాత్ర చేస్తూ జనంతో మమేకమయ్యారు. జోడో యాత్ర తొలి వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ భారత్ జోడో యాత్ర 2పై అప్‌డేట్ ఇచ్చింది. త్వరలోనే రెండో దఫా యాత్రను రాహుల్ గాంధీ చేపట్టనున్నారని కాంగ్రెస్ పార్టీ తెలిపింది. ఈ మేరకు సోషల్ మీడియా అధికారిక ఖాతాల్లో పోస్ట్ చేసింది. రెండో దశ యాత్రకు సంబంధించిన పూర్తి షెడ్యూల్ త్వరలోనే వెల్లడించాలని పార్టీ అధిష్ఠానం ప్లాన్ చేసింది. 2022 సెప్టెంబర్ 7 ప్రారంభం అయిన రాహుల్ భారత్ జోడో యాత్ర ఈ ఏడాది జనవరి 30 వరకు కొనసాగింది. కన్యాకుమారిలో మొదలుపెట్టిన తొలి దశ జోడో యాత్ర ఈ జనవరి 30న కాశ్మీర్ లో రాహుల్ విజయవంతంగా పూర్తి చేశారు. మొత్తం 12 రాష్ట్రాలు, 2 కేంద్ర పాలిత ప్రాంతాల మీదుగా 4,081 కిలోమీటర్ల పాటు యాత్ర సాగింది. 145 రోజుల పాటు కొనసాగిన తొలి విడత భారత్ జోడో యాత్రలో 75 జిల్లాల్లో పాదయాత్ర చేయగా.. 76 లోక్ సభ నియోజకవర్గాలను కవర్ చేశారు.



## లగడపాటి రీ ఎంట్రీ వయా బీజేపీ


**జయభేరి, విజయవాడ, సెప్టెంబర్ 7**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో లగడపాటి రాజగోపాల్ ది ప్రత్యేకమైన స్థానం. రాష్ట్ర విభజన తర్వాత ఆయన రాజకీయాలకు గుడ్ బై చెప్పారు. రెండు ఎన్నికలకు దూరంగా ఉన్నారు. గత కొద్ది కాలం నుంచి మళ్లీ ఆయన రాజకీయాల్లోకి వస్తారన్న ప్రచారం జరుగుతోంది. కానీ ఆయన ఖండించారు. మళ్లీ ఆయన అనుచరులు విజయవాడలో ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నారు. లగడపాటిని రాజకీయాల్లోకి ఆహ్వానించాలని అనుకుంటున్నారు.అయితే ఆయనకు తెలియకుండా అనుచరులు సమావేశం అవుతారా అన్న చర్చ నడుస్తోంది. ఏపీలో టీడీపీ, వైసీపీలకు విజయవాడ అభ్యర్థి సమస్య ఉంది. టీడీపీలో సిట్టింగ్ ఎంపీ కేశినేని నాని ధిక్కార స్వరం వినిపిస్తున్నారు. వైసీపీకి అసలు అభ్యర్థే లేరు. ఇప్పటి వరకూ ఎవరి పేరూ ప్రచారంలోకి రాలేదు. లగడపాటి అయితే తిరుగులేని అభ్యర్థి అవుతారన్న అభిప్రాయం ఉంది. ఆయన అనుచరులు లగడపాటి కూడా మళ్లీ రాజకీయాల్లోకి రావాలని కోరుతున్నారు. చాలా కాలంగా ఢిల్లీకే పరిమితమైన ఆయన అప్పుడప్పుడూ ఏపీకి వస్తున్నారు. ఆయన కూడా మళ్లీ ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలని ఆలోచనలో ఉన్నారని అంటున్నారు. భారతీయ జనతా పార్టీలో చేరాలని ఆయనకు ఆ పార్టీ నుంచి ఆహ్వానం వెళ్లినట్లుగా ప్రచారం జరుగుతోంది. మాజీ సీఎం, బీజేపీ జాతీయ కార్యదర్శిగా ఉన్న నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి గడపాటికి మంచి సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. బీజేపీలో చేరిన అతి కొద్దిరోజుల్లోనే కిరణ్ రెడ్డికి మంచి ప్రాధాన్యత ఇచ్చింది అధిష్టానం. కమలం గూటికి చేరితే బాగుంటుందని కిరణ్ స్వయంగా ఆహ్వానించినట్లు సమాచారం. కానీ లగడ పాటి ఏ నిర్ణయం తీసుకోలేదని బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. జనసేన అధినేత పవన్ కల్యాణ్‌తో కూడా లగడపాటికి మంచి పరిచయాలున్నాయి. చంద్రబాబుకు లగడపాటికి మధ్య సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. ఇప్పటికే కొన్ని సార్లు లగడపాటి టీడీపీలో చేరుతారన్న ప్రచారం జరిగింది. కానీ తాను మళ్లీ ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చే ఉద్దేశంలో లేనని లగడపాటి ప్రకటించారు. ఇప్పుడు మనసు మార్చుకునే ప్రయత్నం లో ఉండటంతో టీడీపీ నుంచి మళ్లీ ఆహ్వానాలు వెళ్లి ఉంటాయని భావిస్తున్నాయి. లగడపాటి అంగీకరించాలే కానీ వైసీపీ మిగతా 3 లో

## 4 లక్షల ఉచిత విగ్రహాలు

2 లో





2 లో

## కవిత మాజీ ఆడిటర్ పై ఈడీ ప్రశ్నల వర్షం!!

## తమిళనాడు గవర్నర్ గా రజనీకాంత్?

2 లో



ప్రభాత జయభేరి
jayabheridaily.com

▶▶ మొదటిపేజీ తరువాయి

## చక్రబంధనంలో నయా ఢిల్లీ

తెలుసుకుందాము..దౌలా కౌన్, ఖాన్ మార్కెట్, జన్పథ్, భికాజీ కామా ప్లేస్ వంటి ప్రాంతాలను సున్నితమైన ప్రదేశాలుగా గుర్తించారు. కానీ పూర్తిగా మూసివేయలేదు. ట్రాఫిక్ను నియంత్రిస్తారు. మార్కెట్లను నియంత్రిస్తారు.ఈ నెల 810 మధ్యలో ఆన్లైన్ ఫుడ్ డెలివరీ సేవలపై నిషేధం ఉంటుంది. క్లౌడ్ కిచెన్ సేవలు నిలిచిపోనున్నాయి. డోర్ డెలివరీ సేవలు కూడా మూతపడే ఉంటాయి. అయితే.. గ్రాసరీ, ఔషధాలు వంటి నిత్యావసర సేవలు ఓపెన్గా ఉంటాయి. ఏటీఎంలు ఓపెన్గా ఉంటాయి.ఇక మెట్రో సేవల విషయానికొస్తే.. మోతీ బాఘ్, బికాజీ కామా ప్లేస్, మునిర్కా, ఆర్కే పురం, ఐఐటీ, సదర్ బజార్ కంటోన్మెంట్ మెట్రో స్టేషన్లు.. 9,10 తేదీల్లో మూతపడి ఉంటాయి. ఖాన్ మార్కెట్లోని గేట్ నెం 1,2,3ను క్లోజ్ చేస్తారు. 4వ గేట్ మాత్రం ఓపెన్గా ఉంటుంది. మెట్రో సేవల గురించి పూర్తి వివరాల కోసం డీఎంఆర్సీ వెబ్సైట్ను సందర్శించాల్సి ఉంటుంది.న్యూ దిల్లీ జిల్లాలోని అన్ని థియేటర్లు, రెస్టారెంట్లు మూతపడి ఉంటాయి. అనేక ప్రాంతాల్లో తాత్కాలిక ట్రాఫిక్ ఆంక్షలు అమల్లోకి వస్తాయి.ఇక సదస్సు జరిగే న్యు దిల్లీ జిల్లాను 'కంట్రోల్డ్ జోన్ 1'గా పరిగణిస్తున్నారు. ఈ ప్రధాన జోన్లో వాహనాలు, సైకిళ్లకు అనుమతి లేదు. ప్రజలు ఆ రెండు రోజులు మార్నింగ్ వాక్కు వెళ్లకపోవడం బెటర్.మహాత్మా గాంధీ మార్గ్ రింగ్ రోడ్డును 'రెగ్యులేటెడ్ జోన్'గా పరిగణిస్తున్నారు. శుక్రవారం తెల్లవారుజామున 5 గంటల నుంచి ఆదివారం అర్ధరాత్రి వరకు ఇక్కడ ఆంక్షలు అమల్లో ఉంటాయి. ఔటర రింగ్ రోడ్ (నేషనల్ హైవే 48ని మినహాయించి) లో ఎలాంటి నిబంధనలు లేవు. ఈ దఫా జరుగుతున్న జీ20 సమావేశాన్ని భారత ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా పరిగణిస్తోంది. ఈ నేపథ్యంలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్తో పాటు ఇతర దేశాధినేతలు ఈ సదస్సులో పాల్గొననున్నారు. చైనా అధ్యక్షుడు జిన్పింగ్ మాత్రం.. ఈ సమావేశానికి దూరంగా ఉంటున్నారు. ఆయన స్థానంలో చైనా ప్రీమియర్ లీ కియాంగ్ ఇండియాకు వస్తున్నారు. ఈ విషయాన్ని బీజింగ్ అధికారికంగా ప్రకటించింది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కూడా రావట్లేదు.మొత్తం మీద 10వేలకుపైగా మంది దౌత్యాధికారులు ఈ సదస్సుకు హాజరవుతారని సమాచారం. జీ20 సదస్సులో పాల్గొనే దేశాధినేతల కోసం రుచికరమైన వంటలను ప్రభుత్వం సిద్ధం చేస్తోందని సమాచారం. చాంద్నీ చౌక్ నుంచి ప్రత్యేకంగా ఇండియన్ స్ట్రీట్ ఫుడ్ను తీసుకొస్తున్నారని తెలుస్తోంది. అంతేకాకుండా.. మిల్లెట్లతో ప్రత్యేక ఆహారాన్ని సిద్ధం చేస్తోందని సంబంధిత వర్గాలు తెలిపాయి."దేశాధినేతలకు భారత ఆహారాలను రుచిచూపించాలి. మెన్యూను ఫైనల్ చేసేందుకు షెఫ్లు పనిచేస్తున్నారు. స్ట్రీట్ ఫుడ్కు దిల్లీ పెట్టింది పేరు. ముఖ్యంగా చాంద్నీ చౌక్ ప్రాంతంలో రుచికరమైన ఫుడ్ లభిస్తుంది. దీని రుచిని చూపించాల్సిందే," అని జీ20 ఇండియా స్పెషల్ సెక్రటరీ ముక్తేశ్ పర్దేశీ తెలిపారు.

## జోగినిలుగా మారుతున్న యువత

ఆడవారు... ఇటు మగవారు కూడా.. ఈ విధంగా మారుతున్నారు.గతంలో ఎక్కువగా ఆడవారు మాత్రమే.. శివపార్వతులుగా మారి.. స్వామి వారి సన్నిధిలో గడిపేవారు... ఇటీవల శివపార్వతులగా మగవారు మారుతున్నారు. అందులో యువత ఎక్కువగా మారుతుంది. చదువు ను సైతం పక్కకు పెట్టి శివుడికి అంకితమవుతున్నారు. పూర్తిగా ఆధ్మాత్మికవాదం వైపు వెళ్తున్నారు. డిగ్రీలు. పేజీలు చేసిన వారు కూడా శివపార్వతులుగా మారుతున్నారు. శివుడు.. అర్ధనారీశ్వరుడు... దీంతో మగ, ఆడ అనే తేడా లేకుండా శివపార్వుతులుగా మారి అమ్మవారిలా తయారువుతున్నారు. వీరు జీవితాంతం ఇదే వేషాధారణతో ఉంటారు. కొంత మంది మాత్రం మాములు వేషాధారణలో జీవిస్తారు.ప్రతి గ్రామంలో ఇద్దరు, ముగ్గురు యువకులు శివపార్వతులుగా మారుతున్నారు. దేవుడి కోరిక మేరకే.. ఇలా మారిపోయామని అంటున్నారు. మగవారు శివపార్వతులుగా మారితే కట్టుబొట్టులో తేడా ఉంటుంది. చీర ధరించడం. గాజులు పెట్టుకోవడం మట్టెలు ధరించడంతో పాటు మంగళసూత్రం కూడా వేసుకుంటున్నారు. కొంత మంది పెళ్లి చేసుకుని కూడా... శివపార్వతులుగా ఉంటున్నారు. మరి కొంత పెళ్లి లేకుండా.. జీవితం మొత్తం రాజన్నకు అంకితం అవుతున్నారు. కరీంనగర్ జిల్లా కొత్తపల్లికి చెందిన ఓ యువకుడు వయస్సు 22... అందరూ లాగానే పాఠశాలకు వెళ్లాడు. డిగ్రీ వరకు చదువుకున్నాడు. పదేళ్ల క్రితం ఇతనికి దేవుడు కలలో కనబడటంతో పాటు.. అనారోగ్యానికి గురి కావడంతో.. శివపార్వతిగా మారిపోయారు. ఇప్పుడు పూర్తిగా అమ్మవారి అవతారంలోనే కనబడుతున్నాడు. ఇంట్లో ప్రత్యేక పూజలు చేస్తున్నాడు. వారంలో రెండు సార్లు వేములవాడ వెళ్లి స్వామి వారిని దర్శించుకుంటున్నాడు. ఇదే గ్రామానికి చెందిన మరో యువకుడు కూడా చిన్న వయస్సులో తీవ్రమైన అనారోగ్యానికి గురయ్యాడు. రాజన్నకు మొక్కుకోవడంతో ఆరోగ్యం బాగుపడింది. శివపార్వతిగా మారిపోయాడు.. ఇంటర్మీడియట్ వరకు చదివి ఆపేశాడు. చాలా మంది ఎగతాళి చేయడంతో.. కళాశాలకు వెళ్లలేకపోయాడు. ఈ యువకుడు వేములవాడకు వెళ్తే అమ్మవారి లాగా తయారై మొక్కులు చెల్లించుకుంటాడు. ఇంటి వద్ద ఉంటే మెట్టెలు, తాళి ధరిస్తాడు. ప్రతి నిత్యం దేవుడి సేవలో గడుపుతున్నాడు. అదే విధంగా.. మరో యువకుడు చిన్న వయస్సులో తీవ్రమైన అనారోగ్యానికి గురి కావడంతో శివపార్వతిగా మారిపోయి.. భవానిగా పేరు మార్చుకున్నాడు. పూర్తిగా.. అమ్మవారి అవతారంలో ఉంటున్నాడు... ఇంట్లో వద్దని చెప్పినా.. శివపార్వతిగా మారిపోయాడు. రాము అనే యువకుడు కూడా శివపార్వతిగా మారిపోయాడు.. మగవారి డ్రెస్ ధరించినా చేతికి గాజులు వేసుకుంటాడు, మెట్టెలు ధరిస్తున్నాడు. దేవుడి కోరిక మేరకే శివపార్వతిలాగా మారిపోయాయని అంటున్నాడు. తమ వంశీయులు కూడా. శివపార్వతులు ఉన్నారని చెబుతున్నాడువేములవాడ ఆలయంలో సోమ, శుక్రవారం రోజుల్లో ఇతర పర్వదినాల్లో శివపార్వతుల సందడి కనబడుతుంది. ఎంతో వైభవంగా పోచమ్మకు భోనాలు చెల్లిస్తారు. పెళ్లి కూతురులా ముస్తాబై శివుడిని భర్తగా భావిస్తారు. ఒక్కరిపై ఒక్కరు అక్షింతలు వేసుకుంటారు.ప్రతి శ్రీరామ నవమి రోజున వేలాది మంది శివపార్వతులు తరలివస్తారు. చేతిలో త్రిశూలం పట్టుకొని.. నొదుటపై బొట్టు పెట్టుకొని నూతన వధువులా తయారై.. స్వామి వారిని వి వాహం చేసుకుంటారు. అయితే కొంత మంది దేవుడి కోసం జీవితం సమర్పిస్తారు. మరి కొంత మంది.. నకిలీ శివపార్వతులు తయారవుతున్నారు. దీంతో నిజమైన శివపార్వతులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గతంలో వేములవాడ పోలీస్ స్టేషన్లో నకిలి శివపార్వతులపై కేసులు కూడా నమోదయ్యాయి. దేవుడుపై భక్తి, ప్రేమ ఉంటే శివ పార్వతులుగా మారాలని.. అంతేకాని డబ్బు కోసమో మరి దేనికోసమో నకిలీ శివపార్వతులుగా మరవద్దని కోరుతున్నారు. మొత్తానికి చాలా మంది యువకులు శివపార్వతులగా మారి, దైవుడి సేవ చేస్తున్నారు.

## సరోగసి పేరుతో అక్రమాలు

సరోగసీకి ఒప్పిస్తున్నట్టు తేలింది.ఈ ఏడాది మార్చికి సంబంధించి డేటా పరిశీలిస్తే.. హైదరాబాద్ నుంచి 21 సరోగసీ దరఖాస్తు దాఖలైతే.. ఇందులో ఐదు అక్రమమని అధికారులు తేల్చారు. ఐదు దరఖాస్తులను తిరస్కరించారు. ఆ ఐదుగురు మహిళలను వ్యాపారం కోసమే తీసుకొచ్చినట్టు గుర్తించారు. చాలా మంది అద్దె తల్లులను.. ఆంధ్రప్రదేశ్, బీహార్, ఢిల్లీ, పశ్చిమ బెంగాల్తోపాటు నేపాల్ నుంచి కూడా తీసుకొచ్చినట్టు చెప్తున్నారు. సరోగసి కోసం అవసరమైన అర్హత సర్టిఫికేట్లు ఇచ్చేందుకు సంబంధిత అధికారలు.. సరోగసి తల్లులతోపాటు... వారి ద్వారా పిల్లలను పొందబోతున్న జంటలను కూడా పర్సనల్గా ఇంటర్వ్యూలను నిర్వహిస్తారు. ఆ సందర్భంగా... వారికి అంతా సజావుగా ఉందనిపిస్తేనే సరోగసికి అనుమతి ఇస్తారు. ఇటీవలి సరోగసికి ఒప్పుకున్న కొందరు మహిళను అధికారులు ప్రశ్నించారు. వారిలో ఒకరిని ఢిల్లీ నుంచి, ఇంకొకరిని ఆంధ్రప్రదేశ్ నుంచి హైదరాబాద్కు తీసుకొచ్చిన్నట్టు గుర్తించారు. వారిని పరోపకార అద్దె గర్భం కోసం కాదని... డబ్బు ఆశచూపి సరోగసి పేరుతో వ్యాపారం కోసమే తీసుకొచ్చినట్టు చెప్తున్నారు. సరోగేట్ తల్లి వివరాలు, మ్యారిటల్ స్టేటస్కు సంబంధించిన అంశాల్లో పొంతన లేదని తేల్చారు. అద్దె తల్లులకు ఇప్పటికే వారి పిల్లలు ఉన్నట్లు వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు గుర్తించారు. సరోగసి పేరుతో వ్యాపారం కోసమే వారిని తీసుకొచ్చినట్టు ధృవీకరించారు. ఎంత డబ్బు అయినా పోసి... అద్దె గర్భం ద్వారా పిల్లలను పొందాలనుకుంటున్న వారి సంఖ్య పెరిగిపోవడంతో... సరోగసి ఈ వ్యాపారం కూడా జోరుగా సాగుతోందనే విమర్శలు గట్టిగా వినిపిస్తున్నాయి. అద్దె గర్భాల కోసం వస్తున్నది NRI జంటలు, సాఫ్ట్వేర్ ఇంజనీర్లే అని చెప్తున్నారు. అనారోగ్య సమస్యలతో పిల్లలు పుట్టని జంటల కన్నా... పిల్లలను కంటే అందం తగ్గిపోతుందనుకునే వాళ్లే ఎక్కువగా సరోగసి వైపు మొగ్గు చూపుతున్నారని.. పిల్లల కోసం లక్షల రూపాయాలు ఖర్చు పెట్టేందుకు సిద్ధమవుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. చట్టవిరుద్ధమైన సరోగసి విధానాలపై అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చట్టాలను ఉల్లంఘిస్తూ జరుగుతున్న సరోగసి దందాలపై ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేస్తున్నారు. కానీ.. పైస్థాయి నుంచి సరోగసి పేరుతో జరుగుతున్న దందాలను అరికట్టేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో రాష్ట్ర స్థాయి అధికారులు కూడా ఏమీ చేయలేకపోతున్నారన్న వార్తలు వస్తున్నాయి.

# రాహుల్ జోడో యాత్ర 2.0 కు రెడీ



**జయభేరి, న్యూఢిల్లీ సెప్టెంబర్ 7**

కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రకు శ్రీకారం చుట్టి సెప్టెంబర్ 7న ఏడాది పూర్తి అవుతోంది. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు రాహుల్ గాంధీ 4 వేల కిలోమీటర్లకు పైగా పాదయాత్ర చేస్తూ జనంతో మమేకమయ్యారు. జోడో యాత్ర తొలి వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ భారత్ జోడో యాత్ర 2పై అప్ డేట్ ఇచ్చింది. త్వరలోనే రెండో దఫా యాత్రను రాహుల్ గాంధీ చేపట్టనున్నారని కాంగ్రెస్ పార్టీ తెలిపింది. ఈ మేరకు సోషల్ మీడియా అధికారిక ఖాతాల్లో పోస్ట్ చేసింది. రెండో దశ యాత్రకు సంబంధించిన పూర్తి షెడ్యూల్ త్వరలోనే వెల్లడించాలని పార్టీ అధిష్టానం ప్లాన్ చేసింది. 2022 సెప్టెంబర్ 7 ప్రారంభం అయిన రాహుల్ భారత్ జోడో యాత్ర ఈ ఏడాది జనవరి 30 వరకు కొనసాగింది. కన్యాకుమారిలో మొదలుపెట్టిన తొలి దశ జోడో యాత్ర ఈ జనవరి 30న కాశ్మీర్ లో రాహుల్ విజయవంతంగా పూర్తి చేశారు. మొత్తం 12 రాష్ట్రాలు, 2 కేంద్ర పాలిత ప్రాంతాల మీదుగా 4,081 కిలోమీటర్ల పాటు యాత్ర సాగింది. 145 రోజుల పాటు కొనసాగిన తొలి విడత భారత్ జోడో యాత్రలో 75 జిల్లాల్లో పాదయాత్ర చేయగా.. 76 లోక్ సభ నియోజకవర్గాలను కవర్ చేశారు. 100 కార్నర్ మీటింగ్స్ నిర్వహించగా, 275 చోట్ల వాకింగ్ ఇంటరాక్షన్, 12 సార్లు ప్రెస్ కాన్ఫరెన్స్ లో రాహుల్ గాంధీ మాట్లాడుతూ కాంగ్రెస్ భావజాలాన్ని స్పష్టం చేశారు.తమిళనాడులో మొదలుపెట్టిన రాహుల్ జోడో యాత్ర కేరళ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, రాజస్థాన్, హర్యానా, ఢిల్లీ, ఉత్తర ప్రదేశ్, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్ మీదుగా జమ్మూ కాశ్మీర్ వరకు కొనసాగింది. అత్యధికంగా ఎన్నికలు జరిగిన కర్ణాటకలో 21 రోజులు పాదయాత్ర చేశారు రాహుల్. అక్కడ జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించింది. అత్యల్పంగా హిమాచల్ ప్రదేశ్ లో ఒక్కరోజు, ఢిల్లీలో రెండు రోజులు రాహుల్ పాదయాత్ర చేశారు. ఏపీలో 4 రోజులు, తెలంగాణలో 12 రోజులపాటు పాదయాత్ర చేసిన రాహుల్ గాంధీ పార్టీ కీలక నేతలతో సమావేశమై పార్టీ పరిస్థితిపై చర్చించారు2024 లోక్సభ ఎన్నికలు ఇంక మిగిలుంది 6 నెలలు మాత్రమే. దాంతో కాంగ్రెస్ పార్టీ తమ వ్యూహాలకు పదునుపెట్టింది. గుజరాత్ నుంచి మేఘాలయ వరకు రాహుల్ గాంధీ రెండో విడత పాదయాత్రను ప్లాన్ చేసినట్లు మహారాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ నానా పటోలే ఇటీవల తెలిపారు.

రాహుల్ యాత్ర కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచేందుకు ఇది ఎంతగానో ఉపయోగపడింది. దాంతో రెండో విడత భారత్ జోడో యాత్రకు హైకమాండ్ గట్టిగానే ప్లాన్ చేస్తోందని నేతలు చెబుతున్నారు. తొలి విడత యాత్రలో దక్షిణం నుంచి ఉత్తరానికి రాహుల్ పాదయాత్ర చేశారు. త్వరలో ప్రారంభం కానున్న రెండో విడతలో పశ్చిమ నుంచి తూర్పు వైపుగా రాహుల్ గాంధీ యాత్ర సాగేలా పార్టీ పెద్దలు రూట్ మ్యాప్ సిద్ధం చేస్తున్నారు. సెప్టెంబర్ లో రెండో విడత యాత్ర ఉంటుందని రెండు నెలల కిందటే కాంగ్రెస్ నేతలు చెప్పినా ఇప్పటివరకూ షెడ్యూల్ విడుదల కాలేదు.

సార్వత్రిక ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న కొద్దీ ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్ లాంటి రాష్ట్రాలపై కాంగ్రెస్ ఎక్కువ ఫోకస్ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# 4 లక్షల ఉచిత విగ్రహాలు



**జయభేరి, హైదరాబాద్, సెప్టెంబర్ 7**

హైదరాబాద్ లో గణేష్ నవరాత్రి ఉత్సవాలు అంబరాన్నంటుతాయి. ముంబయి తర్వాత ఆ స్థాయిలో వినాయక చవితి వేడుకలు జరిగేది హైదరాబాద్ లోనే. గ్రేటర్ పరిధిలో వేలాది గణనాథులు కొలువుదీరుతాయి. ఈ వేడుకలను చూసేందుకు వివిధ జిల్లాల నుంచి కూడా ప్రజలు తరలివస్తుంటారు. నిమజ్జనం రోజు వేడుకలు అంతకుమించి ఉంటాయి. ఈ ఏడాది కూడా గణేష్ నవరాత్రి వేడుకలు అట్టహాసంగా జరిగేందుకు గ్రేటర్ సమాయత్తం అవుతోంది. అన్ని శాఖల అధికారుల భాగస్వామ్యం, ఉత్సవ సమితుల సమన్వయంతో కన్నుల పండుగ్గా ఉత్సవాలు నిర్వహించేందుకు రాజధాని సన్నద్ధమవుతోంది. పర్యావరణ హితమే లక్ష్యంగా జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏల ఆధ్వర్యంలో 4.10 లక్షల మట్టి గణపతులను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు జీహెచ్ఎంసీ మేయర్ తెలిపారు. భక్తులకు సకల వసతతులు కల్పిస్తూనే, అత్యవసర సేవల్లో భాగంగా వైద్య శిబిరాలు, అగ్నిమాపక యంత్రాలను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. గణేశ్ నిమజ్జనం, శోభాయాత్ర ప్రశాంతంగా జరిగేలా చెరువులు, రహదారుల వద్ద ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. గణేష్ ఉత్సవాల వేళ హైదరాబాద్ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు 10,500 మంది పారిశుద్ధ్య కార్మికులను మూడు షిఫ్టుల్లో అందుబాటులో ఉంచినట్లు వెల్లడించారు. తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాల కోసం ఆయా శాఖల అధికారులతో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, కమిషనర్ రోనాల్డ్ రోస్ బుధవారం రోజు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయా విభాగాల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. హెచ్ఎండీఏ పరిధిలో లక్ష, జీహెచ్ఎంసీ పరిధిలో 3 లక్షల మట్టి గణపతులను కార్పొరేటర్ల ద్వారా పంపిణీ చేయనున్నట్లు మేయర్ వెల్లడించారు. అన్ని విభాగాల అధికారులతో పాటు భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ కమిటీ ప్రతినిధులతో మేయర్ అధ్యక్షతన సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు సూచించిన అన్ని అంశాలనను పరిగణనలోకి తీసుకుని ఏర్పాట్లు చేస్తామని మేయర్ తెలిపారు. రోడ్లపై బారికేడ్లు, శానిటేషన్, పబ్లిక్ టాయిలెట్లు, మొబైల్ ట్రీ కటింగ్, ఆరోగ్య శిబిరాలు, బోట్లు, స్విమ్మర్లు, నిరంతర విద్యుత్ సరఫరా, స్ట్రీట్ లైట్లు, పాట్ హోల్స్, తాగునీటి సరఫరా, అగ్నిమాపక యంత్రాలు తదితర ఏర్పాట్లు చేయనున్నట్లు మేయర్ వెల్లడించారు. వినాయక చవితిని నగరవాసులు ఘనంగా జరుపుకునేలా అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నట్లు డిప్యూటీ మేయర్ శ్రీలతా శోభన్ రెడ్డి తెలిపారు. వినాయక చవితిని నగరవాసులు ప్రశాంతమైన వాతావరణంలో, ఎలాంటి సమస్యలు లేకుండా అట్టహాసంగా చేసుకునేలా అన్ని చర్యలు చేపట్టనున్నట్లు కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు. ఇందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు.నిమజ్జనం సందర్భంగా హెచ్ఎండీఏ ద్వారా ట్యాంక్ బండ్, ఎన్టీఆర్ మార్గ్ లో 7 ప్లాట్ఫామ్లు, ట్యాంక్బండ్ వద్ద 14 ప్లాట్ఫామ్లు, పీపుల్స్ ప్లాజా వద్ద 8 క్రేన్లు, బుద్ధ భవన్ వైపు 7 ప్లాట్ఫామ్లు, హెలిప్యాడ్, సంజీవయ్య పార్కు వద్ద బేబీ పాండ్, అక్కడ కూడా క్రేన్లు ఏర్పాటు చేయనున్నారు. మ్యాన్ హోల్స్ మరమ్మతులు, తాగునీటి సరఫరా, అవసరమైన నీటి ప్యాకెట్లు, వాటర్ క్యాన్ల సరఫరా, ట్యాంకుల ద్వారా నీటి సరఫరా వంటి ప్రక్రియ జలమండలి చేపట్టనుంది. ప్రతిమల నిమజ్జనం కోసం నగరంలో 74 కొలనులను ఏర్పాటు చేయనుంది. 24 పోర్టబుల్ బేబీ పాండ్స్, 27 బేబీ పాండ్స్, 23 ఎక్సలేటర్లను ఏర్పాటు చేయనుంది.

# జీ 20 సమిట్.. అందరి అకౌంట్ లోకి 1000

**జయభేరి, న్యూఢిల్లీ, సెప్టెంబర్7**

జీ20 కోసం పెద్ద దేశాల నేతలు, అధికారులు మాత్రమే భారత్కు వస్తున్నారు. నిజానికి ప్రతినిధి బృందం, వారితో పాటు చాలా మంది వ్యక్తులు కూడా ఢిల్లీకి చేరుకుంటున్నారు. ఇప్పుడు ఈ వ్యక్తులు బయటకు వెళ్లినప్పుడు వారు ఎక్కడైనా యూపిఐ ద్వారా సులభంగా చెల్లింపులు చేయగలుగుతారు. సాధారణ భారతీయులు తమ చిన్న, పెద్ద షాపింగ్లన్నింటికీ ఈ డిజిటల్ చెల్లింపులనే ఎక్కువగా వాడుతున్నారు. ఇందుకోసం ప్రభుత్వం వారికి యూపీఐ వాలెట్ లో రూ.1,000 వరకు ఇస్తుంది. నిజానికి యూపిఐ దేశంలో నగదు రహిత లావాదేవీలను చాలా వేగంగా మార్చింది. ఆగస్టు నెలలో యూపిఐ ద్వారా దేశంలో 10 బిలియన్లకు పైగా లావాదేవీలు జరిగాయి. ఇప్పుడు భారత ప్రభుత్వం ఈ డిజిటల్ చెల్లింపు పరిష్కారాన్ని ప్రపంచ సాధనంగా మార్చాలనుకుంటోంది. అందుకే జీ20 అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలనుకుంటోంది. అందువల్ల, దాదాపు 1,000 మంది విదేశీ అతిథులకు యూపిఐ మొదటి అనుభవాన్ని పొందే అవకాశాన్ని కల్పించబోతుంది ప్రభుత్వం.విదేశీ అతిథులు యూపిఐని మన దేశంలో ఉపయోగించేందుకు ప్రభుత్వం వారి వాలెట్ లో రూ. 500 నుండి రూ. 1000 వరకు మనీ డిపాజిట్ చేస్తుంది. ఈ వ్యక్తులందరూ తమ ఫోన్ల నుండి వేర్వేరు ప్రదేశాలలో యూపిఐ చెల్లింపులు చేయగలుగుతారు. యూపిఐ ని ప్రోత్సహించడానికి ప్రభుత్వం ఈ చొరవ కోసం రూ.10 లక్షల బడ్జెట్ను కేటాయించింది. భారతదేశం స్వయంగా యూపిఐని అభివృద్ధి చేసింది. చిల్లర చెల్లింపుల విషయంలో ఎన్నో రికార్డులు సృష్టించింది. ఇప్పుడు భారతదేశం ప్రపంచంలోని ఇతర దేశాలు కూడా దాని ఫిన్టెక్ పరిష్కారంలో భాగం కావాలని కోరుకుంటోంది.భారతదేశంలో విజయవంతమైన తర్వాత, ఇప్పుడు యూపిఐ విదేశాలకు కూడా చేరుకుంటుంది. యూపిఐ వినియోగం కోసం శ్రీలంక, ఫ్రాన్స్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, సింగపూర్లు భారత్తో ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ దేశాలన్నీ సులభమైన చెల్లింపు సాధనాన్ని ఉపయోగించడానికి ఆసక్తిగా ఉన్నాయి. మరోవైపు ఈ ఏడాది ప్రారంభంలో విదేశాల నుంచి భారత్కు వచ్చే పర్యాటకులకు యూపీఐ చెల్లింపునకు ఆర్థిక మంత్రిత్వ శాఖ అనుమతి ఇచ్చింది. వారు భారతదేశంలో తన ప్రయాణ సమయంలో యూపిఐ చెల్లింపులు చేయవచ్చు. భారతదేశం ఇతర డిజిటల్ సామర్థ్యాలు కూడా G20 సదస్సులో ప్రదర్శించబడతాయి. ఈ సమయంలో యూపిఐ కాకుండా, డెలిగేట్లకు ఆధార్, డిజిలాకర్ సేవలను కూడా పరిచయం చేస్తారు. అంతే కాకుండా టీ20 సమ్మిట్ కోసం ప్రత్యేకంగా సిద్ధం చేసిన భాషిణి, ఓపెన్ నెట్వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్, ఈసంజీవనిలను కూడా ప్రజల ముందుంచేందుకు ప్లాన్ చేస్తున్నారు. భాషిణి అనేది రియల్ టైమ్ లాంగ్వేజ్ ట్రాన్స్లేషన్ టూల్, ఇది డెలిగేట్లు అన్ని ప్రోగ్రామ్లను వారి స్వంత భాషలో వినడానికి సహాయపడుతుంది.



# తమిళనాడు గవర్నర్ గా రజనీకాంత్ ?

**జయభేరి, హైదరాబాద్, సెప్టెంబర్ 7**

సూపర్ స్టార్ రజనీకాంత్ గురించి ఇప్పుడు కొత్తగా పరిచయం చేయాల్సిన పనిలేదు. ఒక సాదారణ బస్ కండక్టర్ నుంచి తలైవా అని పిలిపించుకునే లెజెండరీ నటుడాయన. ఎలాంటి సినీ బ్యాగ్రౌండ్ లేకుండా స్వశక్తితో ఎదిగిన రజనీ.. ఎందరికో ఆదర్శంగా నిలిచారు. దేశవ్యాప్తంగా క్రేజ్ సంపాదించుకున్నారు. ప్రస్తుతం 72 ఏళ్ల వయసులోనూ బాక్సాఫీసును షేక్ చేస్తున్నారు. అయితే ఇప్పటి వరకూ వెండితెర మీద అలరించిన రజనీకి.. ఇప్పుడు నిజ జీవితంలో రాజ్యాంగబద్ధ పదవి దక్కబోతోందని తమిళ నాట జోరుగా ప్రచారమవుతోంది. త్వరలోనే ఆయనకు గవర్నర్ పదవి వరించనుందని టాక్ వినిపిస్తోంది.రజనీకాంత్ ఇటీవల కాలంలో భారతీయ జనతా పార్టీ నేతలతో సత్సంబంధాలు కొనసాగిస్తున్న సంగతి తెలిసిందే. 'జైలర్' సక్సెస్ తర్వాత ఆధ్యాత్మిక యాత్రకు హిమాలయాలకు వెళ్లిన రజనీ.. తిరుగు ప్రయాణంలో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, జార్ఖండ్ గవర్నర్ సీపీ రాధాకృష్ణన్తో సహా కొందరు రాజకీయ నేతలను కలిశారు. ముఖ్యంగా యోగి ఆదిత్యనాథ్ కాళ్లపై పడి మరీ ఆశీస్సులు తీసుకోవడం చర్చనీయాంశం అయింది. ఈ క్రమంలోనే తమిళనాడులోని పలువురు నేతలతో భేటీ అయ్యారు. ఈ నేపథ్యంలో రజనీకాంత్ ను బీజేపీ ప్రభుత్వం గవర్నర్ గా నామినేట్ చేయనుందని.. అది కూడా తెలంగాణా రాష్ట్రానికి గవర్నర్ ను చేయనున్నారని వార్తలు వస్తున్నాయి.ప్రస్తుతం తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వానికి, గవర్నర్కు మధ్య ఘర్షణ వాతావరణం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల్లో మంచి పేరున్న రజనీకాంత్ను తెలంగాణ గవర్నర్గా పంపించే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. రజనీకి గవర్నర్ గిరి కట్టబెట్టడం ద్వారా దక్షిణ భారతదేశంలో పార్టీ బలోపేతానికి ఆయన చరిష్మా కలిసి వస్తుందని అగ్రనాయకత్వం భావిస్తోందని ఊహాగానాలు వినిపిస్తున్నాయి.ఇదే విషయాన్ని రజనీకాంత్ సోదరుడు సత్యనారాయణరావు దగ్గర ప్రస్తావించగా, రజనీ రాజకీయాల్లోకి రారని చెప్పారు. రజనీకి గవర్నర్ పదవి రావాలని ఎలాంటి ఆశలు పెట్టుకోలేదనీ, ఒకవేళ వస్తే మాత్రం సంతోషిస్తామని అన్నారు. రజనీ సైతం గవర్నర్ పదవిని తిరస్కరించరని అన్నారు. సూపర్ స్టార్ ఇటీవల పలువురు బీజేపీ రాజకీయ నేతలను కలవడం, ఆయన సోదరుడి వ్యాఖ్యలు రజనీకి గవర్నర్ గిరి అనే ప్రచారానికి మరింత బలం చేకూరుస్తున్నాయి. బీజేపీ హయాంలోనే రజనీకాంత్ కు భారతీయ సినీ రంగంలో ఇచ్చే అత్యున్నత పురస్కారమైన దాదాసాహెబ్ ఫాల్కే అవార్డ్ దక్కిందనే విషయాన్ని గుర్తు చేసుకుంటున్నారు.నిజానికి రజనీకాంత్ గతంలోనే పార్టీ స్థాపించి రాజకీయాల్లోకి రావాలని ప్లాన్ చేసుకున్నారు. అభిమానులతో కూడా సమావేశాలు నిర్వహించి చివరకు ఉసూరమనిపించారు. తన ఆరోగ్య పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని రాజకీయాల్లోకి రావడం లేదని.. ఎన్నికల్లో పోటీ చేసేది లేదని ప్రకటించారు. పాలిటిక్స్ లోకి రాకుండానే ప్రజలకు సేవ చేస్తానని తెలిపారు. ఇన్నాళ్లకు మళ్లీ తలైవా పొలిటికల్ కెరీర్పై మరోసారి ఊహాగానాలు ఊపందుకున్నాయి. ఈసారి గవర్నర్ పదవి దక్కనుందిని అంటున్నారు. మరి రాబోయే రోజుల్లో ఏం జరుగుతుందో వేచి చూడాలి.

# ఇండియా పేరు మార్పుపై స్పందించిన ఐక్యరాజ్య సమితి



**జయభేరి, న్యూ ఢిల్లీ సెప్టెంబర్ 7**

ఇండియా పేరు మార్పుపై ఐక్యరాజ్య సమితి స్పందించింది. ఈ మేరకు కీలక వ్యాఖ్యలు చేసింది. పేర్ల మార్పుపై దేశాల నుంచి వచ్చిన అభ్యర్థనలను స్వీకరించి పరిగణనలోకి తీసుకుంటామని తెలిపింది.ఈ సందర్భంగా గతేడాది టర్కీ తన పేరును 'తుర్కియే'గా మార్చుకున్న విషయాన్ని ఐరాస ఉదహరించింది. ఈ మేరకు ఐక్యరాజ్యసమితి అధికార ప్రతినిధి ఫర్హాన్ హక్ మాట్లాడుతూ.. తుర్కియే విషయంలో ఆ దేశ ప్రభుత్వం తమకు అందించిన అధికారిక అభ్యర్థనను స్వీకరించి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల నిర్వహణకు సిద్ధమైన వేళ.. ఇండియా పేరును భారత్‌గా మారుస్తారన్న ప్రచారం జరుగుతోంది. సెప్టెంబర్ 18 నుంచి 22 వరకు ఐదు రోజుల పాటు జరిగే ఈ సమావేశాల్లో నరేంద్ర మోదీ సర్కార్ ఇండియా పేరును మార్చే ప్రతిపాదనను సభ్యుల ముందుంచనుందని తెలుస్తోంది. రాజ్యాంగ సవరణ ద్వారా ఇండియా పేరును భారత్ గా మార్చే ప్రక్రియను కేంద్ర ప్రభుత్వం చేపడుతోందని.. ఇండియా పేరు మార్చుతూ సభలో తాజా తీర్మానం ఆమోదించేందుకు మోదీ సర్కార్ పావులు కదుపుతోందని వార్తలు వస్తున్నాయి. ఈ క్రమంలో రాష్ట్రపతి భవన్ నుంచి జీ20 ప్రతినిధులకు అధికారిక సమాచారంలో ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా స్థానంలో ప్రెసిడెంట్ ఆఫ్ భారత్ అని రాసిఉండటం పేరు మార్పు ప్రతిపాదనకు బలం చేకూరుస్తోంది. ఈనెల 910 తేదీల్లో ఢిల్లీలో జరగబోయే జీ20 సదస్సు సందర్భంగా ఏర్పాటు చేసిన విందు ఆహ్వాన పత్రికల్లో 'ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా' కు బదులుగా 'ప్రెసిడెంట్ ఆఫ్ భారత్' అని ఉండటంతో ఈ అంశం కాస్తా తెరపైకి వచ్చింది.



# ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**జయభేరి, ఘట్ కేసర్ :**

మానవజాతిని విశేషంగా ఆకట్టుకుని యుగయుగాలుగా ప్రభావితం చేస్తున్న శ్రీకృష్ణుని జన్మదినం రోజు జరుపుకునే శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘట్ కేసర్ మండలంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారి బాల బాలికలను శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలతో అలంకరించారు. ఈ సందర్భంగా ఉట్లు కొట్టి సంబురాలు జరుపుకున్నారు. బాల బాలికల వేషధారణలు అందరిని ఆకట్టుకున్నాయి. శ్రీకృష్ణుడు భగవద్గీతలో బోధించిన మార్గాలను ఈ సందర్భంగా నెమరు వేసుకున్నారు. భగవద్గీత పఠనంతో అనేకమైన అవలక్షణాలు సిద్ధించటంతో పాటు నాయకత్వ లక్షణాలు మెరుగుపడతాయని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. ఆయా ఆలయాలలో ప్రత్యేక పూజలు జరిపారు.



# గంగులకు పోటీగా జయపాల్ రెడ్డి

**జయభేరి, కరీంనగర్ :**

కరీంనగర్ రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. కేబుల్ వ్యాపారంలో ఇద్దరి మధ్య ఈ సారి ఎన్నికల్లో పోటీ తప్పేట్టు లేదు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా గంగుల కమలాకర్ పేరును ఇప్పటికే కేసీఆర్ ప్రకటించారు. మంత్రిగా, సిట్టింగ్ ఎమ్మెల్యేగా,సుదీర్ఘ రాజకీయ అనుభవమున్న గంగులకు చెక్ పెట్టడానికి కాంగ్రెస్ పార్టీ అనూహ్యంగా మైత్రి గ్రూప్స్ అధినేత కొత్త జయపాల్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించింది. కరీంనగర్ జిల్లాలోనే అందరికి పరిచయమున్న వ్యక్తిగా,వ్యాపారవేత్తగా ప్రతి ఒక్కరికి తెలిసిన జయపాల్ రెడ్డికి టిక్కెట్ ఇస్తే కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందనే అంచనాతో కొత్త జయపాల్ రెడ్డిని రంగంలోకి దించింది. భారతీయ జనతా పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా కరీంనగర్ నుండి రంగంలోకి దిగుతారనే అంచనాలను తారుమారు చేస్తూ పీసీసీ ప్రెసిడెంట్ సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుని కరీంనగర్ లో అడుగుపెట్టిన జయపాల్ కు కార్యకర్తలు, ప్రజలు అడుగడుగునా నీరాజనం పట్టడంతో కాంగ్రెస్ వర్గాలు కూడా ఆనందం వ్యక్తం చేస్తున్నాయి.

కరీంనగర్ జిల్లా గంగాధర మండలం లక్ష్మీదేవి పల్లి గ్రామానికి చెందిన కొత్త జయపాల్ రెడ్డి పలుపార్టీలలో పనిచేసిన అనుభవం ఉంది. కొత్తజయపాల్ రెడ్డి మిత్ర బృందం పేరుతో పాటు పలు ట్రస్ట్ ల ద్వారా రక్తదాన శిబిరాలు,పేదలకు ఆర్థిక సహాయలు, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండడంతో పట్టణంలో ప్రతిఒక్కరికి సుపరిచితులయ్యారు. అన్ని పార్టీల వారితో సత్సంబంధాలు కలిగి ఉండడం, ముస్లిం సామాజిక వర్గం నుండి మద్దతు కలిగిన నాయకుడిగా నిలిచారు. కాంగ్రెస్ పార్టీలో టికెట్ ఆశించే వారిలో మాజీఎమ్మెల్సీ సంతోష్ కుమార్, బొమ్మకల్ మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ పార్టీ నాయకుడు పురుమల్ల శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వైద్యుల అంజన్ కుమార్, కోమటి రెడ్డి నరేందర్ రెడ్డితో పాటు పలు పేర్లు ఎమ్మెల్యే అభ్యర్థుల పరిశీలనలో ఉన్నాయి. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలను ఆర్థికంగా,సామాజికంగా, ఢీకొట్టే నాయకుడు మాత్రం కొత్త జయపాల్ రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. భారతీయ జనతా పార్టీ నుండి ఎవ్వరి పేరు ఖరారు కాకపోవడంతో పాటు బీజేపీ సీనియర్ నేత బండిసంజయ్ కుమార్ ఎంపీగానే పోటీచేస్తుండడంతో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎవరు బరిలో ఉంటారనేది ఇప్పటివరకు తేలలేదు. కరీంనగర్ నియోజకవర్గంలో ముప్పై ఆరు వేలకు పైగా మైనార్టీ ఓట్లు ఉండడంతో సింహభాగం ఓట్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీచేసే కొత్త జయపాల్ రెడ్డికి కలిసివస్తాయని, బీఆర్ఎస్ పార్టీ స్థానిక ఎమ్మెల్యే గంగులకమలాకర్ మీద ఉన్న వ్యతిరేకత కొత్త జయపాల్‌కు కలిసి వస్తాయని ప్రచారం జరుగుతోంది.

# నుతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక

**జయభేరి, మేడిపల్లి :**



తిరుమల మెడోస్ కాలనీ లో జరిగినటువవంటి కార్యక్రమంలో నుతన కార్యవర్గం ఏకగ్రివంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి కాలనీ గౌరవ అధ్యక్షులు మాజీ జడ్పీటీసీ ఘట్కేసర్ మండల్ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంద సంజీవ రెడ్డి, కార్పొరేటర్ కొత్త విద్య చక్రపాణి గౌడ్ పాల్గొని కాలనీ వాసుల అందరి సమక్షంలో ఎన్నుకోవడం జరిగంది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చీరల నరసింహ, బ్యాంకు డైరెక్టర్ జడిగే రమేష్ యాదవ్, పార్టీ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ పాల్గొన్నారు. నూతన కమిటీ అధ్యక్షుడు ఇల్లురి శ్రీనివాస్ గుప్తా, ఉప అధ్యక్షుడు గుండాల రవీందర్, ప్రధాన కార్యదర్శి M స్వప్న రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ R. శేఖర్ రాజు, ఉప ప్రధాన కార్యదర్శి లక్ష్మి ఇంద్రాణి, కోశాధికారి T. స్వప్న రెడ్డి, ఉప కోశాధికారి శ్రీదర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ అంకం హారి ప్రసాద్, Asst ఆర్గనైజింగ్ సెక్రటరీ T. విజయ లక్ష్మి, కార్యనిర్వహక సభ్యులు తిరునగరి విజయ లక్ష్మి, G కుమార్ వెంకట్ రెడ్డి, మధు, B శ్రీనివాస్, జగదీష్, సదర్ లాల్, శ్రీదర్ రెడ్డి, సందీప్, నూతన కార్యవర్గానికి ధన్యవాదాలు తెలిపారు.



చెన్నై లో జరిగిన ముఖ్యమంత్రి కేసిఆర్ స్పెషల్ సెక్రెటరీ రాజశేఖర్ రెడ్డి మేనకోడలు వివాహానికి MLC శేరి సుభాష్ రెడ్డి తో కలసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఉప్పల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి. ఈ కార్యక్రమంలో భార్గవ్ దేస్ పాండే, ఆశిష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

**- జయభేరి, కాప్రా**

# ఘనంగా భారత్ జోడయాత్ర సంవత్సరం పూర్తి

**జయభేరి, పరకాల, సెప్టెంబర్ 7:**



రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కటుకూరి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఈరోజు కేక్ కట్ చేయడం జరిగింది. అనంతరం భారత్ జోడోయాత్రను ఉద్దేశించి పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ... బిజెపి నరేంద్రమోదీ పాలనలో భారతదేశంలో మతం పేరిట విద్వేషాలు రెచ్చగొట్టి రాజకీయాలు చేసి ప్రజలను ఇబ్బందులు పెడుతున్న తరుణంలో దేశ ప్రజలకు భరోసా ఇచ్చేందుకు కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు 145 రోజులు, 12 రాష్ట్రాలు, 2 కేంద్ర పాలిత ప్రాంతాలను కలుపుతూ 4081 కిలోమీటర్లు భారత్ జోడో యాత్ర పేరుతో యాత్ర మొదలు పూర్తి చేసి నేటికి ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ఏఐసిసి జాతీయ అధ్యక్షులు ఖర్గే ఆదేశాల మేరకు టిపిసిసి రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పిలుపు మేరకు పరకాల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేకు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పరకాల మండలం అధ్యక్షుడు దేవేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఒంటేరు రామ్మూర్తి, రాయపర్తి ఎంపీటీసీ పర్నేం మల్లారెడ్డి, చర్లపల్లి సర్పంచ్ చాడ తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచి అల్లం రఘు నారాయణ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొమ్మ కంటి చంద్రమౌళి పరకాల పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ మంద నాగరాజు, ఉడుత సంపత్, బొమ్మ కంటి రాజకుమార్, మంద శ్యామ్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేద కుటుంబానికి అండగా బండారి లక్ష్మారెడ్డి

**జయభేరి, కాప్రా :**

మీర్ పేట్ HB కాలనీ డివిజన్ కైలాస గిరి కి చెందిన అనురాధ కుటుంబానికి ఉప్పల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు బిఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా బిఆర్ఎస్ నాయకుడు గుమ్మడి జంపాల్ రెడ్డి నిత్యావసరాల సరుకులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ప్రజలకి ఏలాంటి కష్టం వచ్చినా నేనున్నానంటూ బండారి లక్ష్మారెడ్డి గారు భరోసా ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దూసరి నవీన్ గౌడ్, పూస రమేశ్, అమర్నాథ్ రెడ్డి, మనీష్ తదితరులు పాల్గొన్నారు.

# కవిత మాజీ అడిటర్ బుచ్చిబాబుపై ఈడీ ప్రశ్నల వర్షం!!

**జయభేరి, హైదరాబాద్:**



దేశంలో సంచలనం సృష్టించిన ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసు విచారణపై ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ ఈడీ మళ్లీ స్పీడ్ పెంచింది. ఈ కేసులో తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మాజీ అడిటర్ బుచ్చిబాబును ఈడీ ఈ రోజు విచారిస్తోంది. బుచ్చిబాబు స్టేట్మెంట్‌ను అధికారులు రికార్డ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో నిందితుడిగా ఉన్న బుచ్చిబాబు వాంగ్మూలం ఈ కేసులో కీలకంగా మారనుంది. ఎమ్మెల్సీ కవిత మాజీ అడిటర్ బుచ్చిబాబును ఈ కేసులో ఈడీ మరోసారి విచారిస్తుండటంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్కంఠ నెలకొంది. ఈ కేసు విచారణలో గత కొన్ని రోజులుగా స్పీడ్ తగ్గించిన అధికారులు.. దర్యాప్తులో మళ్లీ వేగం పెంచారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసుతో సంబంధం ఉన్న తెలుగువారిని ఈడీ అధికారులు గత వారం విచారించారు. ఇదే కేసులు ఆరోపణలు ఎదుర్కొన్న ఎమ్మెల్సీ కవితను సైతం ఈడీ విచారించిన విషయం తెలిసిందే. తెలంగాణలో మరి కొన్ని నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తోన్న వేళ ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఈడీ స్పీడ్ పెంచడం రాష్ట్ర రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది...!!



# ఘనంగా సాయిలక్ష్మి పుట్టినరోజు వేడుకలు

**జయభేరి, మేడిపల్లి :**

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ చెంగిచెర్ల 2వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ, జై శ్రీరామ్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ శెట్టి హరికాంత్ గుప్తా కూతురు సాయిలక్ష్మి పుట్టినరోజు వేడుకలకు బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ సీనియర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు చెంగిచెర్ల గ్రామ పంచాయతీ మాజీ ఉపసర్పంచ్ కొత్త రవి గౌడ్ విచ్చేసి హరికాంత్ గుప్తా కుటుంబ సభ్యులు, జై శ్రీరామ్ కాలనీ వాసులు వారి శ్రేయోభిలాషులతో కలసి సాయిలక్ష్మి పుట్టినరోజు కేక్ కట్ చేయడం జరిగింది. పుట్టినరోజు సందర్భంగా ఉదయం కుటుంబ సభ్యులతో కలసి వృధాఆశ్రమంలో అన్నదానం చేయడం జరిగింది. అనంతరం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ సీనియర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు చెంగిచెర్ల గ్రామ పంచాయతీ మాజీ ఉపసర్పంచ్ కొత్త రవి గౌడ్ చేతులమీదుగా మున్సిపల్ పారిశుద్ధ కార్మికులకు బట్టలు పంచడం చెంగిచెర్ల డబల్ బెడ్ రూమ్ సమీపంలో నివాసం ఉంటున్న నిరుపేద మహిళాలకు చీరలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కొత్త రవి గౌడ్ మాట్లాడుతూ... మా శెట్టి హరికాంత్ గుప్తా తన కూతురు సాయి లక్ష్మి పుట్టినరోజు సందర్భంగా వృధాఆశ్రమంలో అన్నదానం చేయడం పేద మహిళాలకు చీరలు పంచడం మా మున్సిపల్ సిబ్బందికి బట్టలు పంచడం చాలా సంతోషం అని వారి కూతురు సాయి లక్ష్మి ఈ సందర్భంగా పుట్టినరోజు శుభాకాంక్షలు అని వారి కుటుంబన్ని ఆ దేవుడు ఎల్లప్పుడూ సుఖ సంతోషలతో చూడాలని కోరుకుంటున్నాను అని చెప్పారు.



# పిల్లలు మృదుల కు దుప్పట్లు పంపిణీ

**జయభేరి, కుత్బుల్లాపూర్ :**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిర్మాణ్ అనాధ ఆశ్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆదేశానుసారం వర్షాలు కురుస్తున్న కారణం గా తెలుగుదేశం పార్టీ మహిళా సీనియర్ నాయకురాలు శ్రీమతి శైలజా విద్యాలయ ఆధ్వర్యంలో అనాధ పిల్లల కు వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు తెలుగుదేశం పార్టీ తరపున నిరంతరం కష్టాలలో ఉన్న వారిని ఆదుకునేందుకు ముందుకు వచ్చింది. చంద్రబాబు నాయుడు అభివృద్ధి పనులను జ్ఞాపకం చేస్తూ ప్రతి ఒక్కరికి పిల్లల నుండి మృదుల వరకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది.

# టిఆర్ఎస్ నేతలకు మావోయిస్టుల వార్నింగ్ లేఖ

**జయభేరి, పెద్దపల్లి :**



పెద్దపల్లిలో మావోయిస్టు లేఖ కలకలం రేపుతోంది. గౌరెడ్డిపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్‌పార్టీ నాయకులు బండారి శ్రీనివాస్ గౌడ్, భూషనవేని శ్రీనివాస్, శ్రీరాములు గోపాల్‌కు వార్నింగ్ ఇస్తూ లేఖలు విడుదల చేశారు. ఆర్ఎఫ్‌సీఎల్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తానని తీసుకున్న డబ్బులు తిరిగి ఇవ్వాలని లేఖలో హెచ్చరించారు. దళితులపై పెట్టిన అక్రమ కేసులు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రజాగ్రహానికి గురికావాల్సి వస్తుందని మావోయిస్టు నేత వెంకటేష్ పేరిట లేఖ విడుదల అయ్యాయి. 30 మందికి పైగా ఉద్యోగాలు పెట్టిస్తామని నమ్మించి నిరుద్యోగులుగా ఉన్న యువత నుంచి డబ్బులు తీసుకొని మోసం చేశారని పేర్కొన్నారు. ఒక్కొక్కరి దగ్గర 4 నుంచి 6 లక్షల వరకు డబ్బులు తీసుకొని ఉద్యోగాలు పెట్టించలేదు. ఉద్యోగాలు వస్తాయని ఆశలు కల్పించి మోసం చేయడంతో బాధితులు డబ్బులు వాపస్ ఇవ్వాలని అడిగితే నాయకులంతా ప్రభుత్వ అండదండలతో మీ దిక్కున్న చోట చెప్పుకోండి అని బెదిరిస్తున్నారు. పోలీసులతో, రాజకీయ నాయకులతో బెదిరిస్తున్నారు. డబ్బులు వాపస్ ఇవ్వకపోవడంతో ఆస్తులు అమ్ముకున్న వాళ్లు దిక్కులేని వాళ్లు అయ్యారు. ఆర్ఎఫ్ఎల్ బాధ్యులు ఇచ్చిన డబ్బులు వాపస్ ఇవ్వాలి. ఈ ముగ్గురు భూ కబ్జాలు చేస్తూ ప్రజల మధ్య తగాదాలు సృష్టించి డబ్బులు తీసుకొని పంచాయితీలు చేయడం, వినని వారిపై కేసులు పెట్టించడం, ఇద్దరి మధ్య ఒప్పందం చేయించి డబ్బులు తీసుకోవడం ఆనవాయితీగా మారింది. గ్రామంలో దళితులపై సమస్యలు సృష్టించి వారిని కొట్టించారు. తిరిగి పోలీసులకు చెప్పి గ్రామాన్ని దిగ్బంధించి దళితులను తీసుకెళ్లి 4 రోజులు పోలీస్ స్టేషన్‌లో ఉంచి చిత్రహింసలు పెట్టి ఉల్టా కేసులు పెట్టించారు. ఈ ముగ్గురు బీఆర్ఎస్ నాయకులు భూ కబ్జాలు. గుండాయిజం, భూతగాదాలు, పంచాయితీలు చేయడం మానుకోవాలి, దళితులపై కేసులు ఉపసంహరించుకోని, వారికి క్షమాపనలు చెప్పాలి, లేదంటే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదు' అని లేఖలో పేర్కొన్నారు...!!

# లగడపాటి రీ ఎంట్రీ

కూడా ఆహ్వానించే అవకాశాలు ఉన్నాయి. అనుచరులందరూ కలిసి త్వరలో పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలో ఆత్మీయ సమావేశం నిర్వహించే అవకాశం ఉంది. కాంగ్రెస్ తరఫున లగడపాటి 2004, 2009 ఎన్నికల్లో విజయవాడ పార్లమెంట్ నుంచి పోటీచేసి గెలిచారు. 2004లో టీడీపీ అభ్యర్థి, ప్రముఖ నిర్మాత అశ్వనీదత్‌పై లక్ష ఓట్ల మెజార్టీతో 2009 ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి వల్లభనేని వంశీపై 12 వేల ఓట్ల తేడాతో గెలుపొందారు. ఆంధ్రా అక్టోపస్ గా పేరున్న ఆయన సర్వేలు చేయడంలో ఆరితేరిపోయారు. గత ఎన్నికలకు ముందు చేసిన ఫలితాలు తేడా కొట్టడంతో ఇక సర్వేలు చేయనని ప్రకటించారు. అయితే గంతలోనూ లగడపాటి రాజకీయ ఎంట్రీపై ప్రచారాలు జరిగాయి. కానీ ఎప్పటికప్పుడు ఆయన ఖండించారు. ఈ సారి కూడా ఖండిస్తే.. ఆయన వచ్చే ఎన్నికల్లో పోటీ చేయరని అనుకోవచ్చు. మౌనంగా ఉన్నా.. పాజిటివ్ గా స్పందించినా... మరో బిగ్ లీడర్ ఏపీ రాజకీయాల్లో హంగామా చేయడానికి రెడీ అయినట్లే.

ప్రభాత జయభేరి
jayabheridaily.com



# మూడవ అంతస్తునుంచి పడి బాలుడుమృతి

**జయభేరి, మేడ్చల్ :**

శ్రీ కృష్ణాష్టమి పండుగ రోజు విషాదం నెలకొంది. ఆడుకుంటూ 10 సంవత్సరాల బాలుడు మృతి చెందాడు. సూరారం కాలనీ రాజీవ్ గృహ కల్ప గృహ లో ప్రమాద వశాత్తు కింద పడి బాలుడి మృతి చెందడంతో కాలనీ లో విషాదం చోటుచేసుకుంది. సూరారం ,రాజీవ్ గృహకల్ప 29 వ బ్లాక్ లో నివాసముంటున్న కనకరత్నం కుమారుడు తులసీ నాథ్ (10) గురువారం శెలవు కావడం తో తోటి మిత్రులతో కలసి బిల్డింగ్ పైన ఆడుకుంటూ కిందపడి మృతి చెందాడు.. ఆడుకుంటూ 3 వ అంతస్తు పై నుండి కింద పడడంతో తీవ్రగాయాలతో ఉన్న బాలుడి దగ్గరలోని హాస్పటల్ కు తరలించారు.. చికిత్సపొందుతూ బాలుడు మృతిచెందినట్లు వైద్యులు దృవీకరించారు.. తల్లిదండ్రుల ఫిర్యాదు తో మృత దేహాన్ని ఆసుపత్రి కి తరలించిన సూరారం పోలీసులు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు..

# మార్గదర్శిలో భారీగా చిట్ ఫండ్ నిబంధనల ఉల్లంఘనలు

**జయభేరి, విజయవాడ :**

మార్గదర్శిలో భారీగా చిట్ ఫండ్ నిబంధనల ఉల్లంఘనలు జరిగాయని ఏపీ సీఐడీ డిజి సంజయ్ పేర్కొన్నారు. వినియోగదారులు చిట్ వేయకున్నా వారి పేరుతో చిట్ లు నడుస్తుందని తెలిపారు. గోస్ట్ సబ్ స్క్రైబర్స్ పేరుతో మార్గదర్శి యాజమాన్యమే డబ్బులు తీసుకుంటున్నట్లు ఏపీ సీఐడి గుర్తించ్చినట్లు మీడియా సమావేశంలో వెల్లడించారు. కంపెనీలో ఆర్థిక మోసాలపై సబ్ స్క్రైబర్స్ పేర్లు బయటకి రావడంతో వారికి యాజమాన్యం బెదిరింపు కాల్స్ చేస్తోందన్నారు. దీనిపై సీఐడీ కి ఫిర్యాదులు అందినట్లు వివరించారు. మార్గదర్శి నిర్వహిస్తున్న 40 శాతం చిట్ గ్రూపుల్లో చందాదారులే లేరని, ఇతర చిట్ గ్రూపుల్లో కూడా మార్గదర్శి మోసాలకు పాల్పడినట్లు డిజి సంజయ్ వెల్లడించారు

# యువగళం వాలంటీర్లకు 14 రోజుల రిమాండ్

**జయభేరి, భీమవరం :**

యువగళం వాలంటీర్లకు భీమవరం న్యాయస్థానం విధించింది. వాలంటీర్ల తరపున సీనియర్ న్యాయవాది పోసాని వెంకటేశ్వర్లు వాదనలు వినిపించారు. ఘటనాస్థలిలో లేని వ్యక్తులపై అక్రమంగా కేసులు పెట్టారని అయన అన్నారు. గురువారం తెల్లవారుజామున మూడు గంటల వరకు సుదీర్ఘంగా వాదనలు కొనసాగాయి. లోకేశ్ యువగళం పాదయాత్రలో గుర్తుతెలియని వ్యక్తులు రాళ్లు విసిరారు.ఆ రాళ్లదాడిలో టీడీపీ కార్యకర్తలతో పాటు పోలీసులకు గాయాలు అయ్యాయి. ఘటన నేపధ్యంలో యువగళం వాలంటీర్లను బాధ్యులుగా చేస్తూ అరెస్టు చేసారు. 5వ తేదీ రాత్రి 50 మంది యువగళం వాలంటీర్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. భీమవరం ఘటనపై మూడు ఎఫ్ఐఆర్ లు నమోదు చేసారు. 14 మంది నాయకులు, 38 మంది వాలంటీర్లపై కేసులు నమోదు అయ్యాయి. చింతమనేని, తోట సీతారామలక్ష్మి సహా 14 మందిపై హత్యాయత్నం కేసులు నమోదు చేసారు.

# ఆయేషా కేసు సీబీఐ విచారణ

**జయభేరి, విజయవాడ, సెప్టెంబర్ 7 :**

ఆంధ్రప్రదేశ్ లో పదిహేనేళ్ల క్రితం హత్యకు గురైన అయేషా మీరా హత్య కేసులో సిబిఐ క్యాంపు కార్యాలయంలో సాక్షుల విచారణ జరిగింది. అయేషా మీరా కేసు న్యాయవాది, సాక్షి వెంకట క్రిష్ణ సీబీఐ విచారణకు హాజరయ్యారు. హత్య జరిగిన తరువాత ఏ టైంకు తాను హాజరు అయ్యానో సీబిఐ అధికారులు అడిగారని వెంకట క్రిష్ణ తెలిపారు. ఆయేషా మీరా హత్య జరిగిన తరువాత తానే స్వయంగా ఇంక్వేస్ట్ రిపోర్ట్ రాశానని తెలిపారు. మృతదేహంపై గాయాలు ఉన్నాయా అని సీబిఐ అధికారులు అడిగారన్నారు. అప్పటి అధికారులు తెలుసా అని అడిగారన్నారు. ఆయేషా మీరా కుటుంబ సభ్యులతో తనకు ఉన్న ఉన్న పరిచయాల గురించి అడిగారని తెలిపారు.ఈ కేసులో నిధితులను అరెస్టు చేయాలని విచారణకు వచ్చిన ప్రతిసారీ అడుగుతున్నానని. విచారణ చేస్తున్నాం అని చెప్తున్నారు తప్ప అరెస్ట్ చేసిన పరిస్థితులు లేవన్నారు సాక్షి వెంకట క్రిష్ట. హత్య జరిగి 15 యేళ్లు అవుతుంది మాకు న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు. సీబీఐ అధికారులు న్యాయం చేస్తారని తాము భావిస్తున్నామని వ్యాక్యానించారు. 27 డిసెంబరు 2007 న విజయవాడ సమీపంలోని ఇబ్రహీంపట్నంలోని శ్రీదుర్గా లేడీస్ హాస్టల్ లో ఆయేషా మీరా హత్యకు గురయింది. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో జరిగిన ఈ ఘటన దేశవ్యాప్తంగా కలకలం సృష్టించింది. తన ప్రేమను కాదన్నందుకే హత్య చేశానని ఓ వ్యక్తి రాసిన లేఖ అక్కడ కనిపించింది. అదెవరు అన్నది ఇంత వరకూ తేలలేదు. విచారణలో పలువురిని నిందితులుగా చేర్చేంచుకు పోలీసులు ప్రయత్నించారు కానీ ఎవరిపైనా ఆధారాలు చూపించలేకపోయారు. చివరికి చాలా కేసుల్లో నిందితునిగా ఉన్న సత్యంబాబే హత్య చేశాడని చెబుతూ 2008లో అరెస్ట్ చేశారు. 29 సెప్టెంబరు 2010న విజయవాడ మహిళా కోర్టు హత్యకు గాను 302 సెక్షను క్రింద 14 ఏళ్ళ జైలు శిక్ష, మానభంగానికి గాను 376 సెక్షను క్రింద 10 ఏళ్ళ జైలు శిక్ష విధించింది. ఈ తీర్పును సవాలు చేస్తూ సత్యంబాబు అదే ఏడాది అక్టోబర్‌లో హైకోర్టులో అప్పీల్ దాఖలు చేశారు. ఈ అప్పీల్‌పై ధర్మాసనం సుదీర్ఘ విచారణ జరిపింది. 31 మార్చి 2017న హైదరాబాదు హై కోర్టు సత్యం బాబును నిర్దోషిగా ప్రకటించినది. తర్వాత మరోసారి సీబీఐ విచారణకు ఆదేశించారు. అయితే ఈ కేసుకు సంబంధించిన సాక్ష్యాలన్నీ నాశనం కావడంతో.. సీబీఐ అధికారులు కూడా పెద్దగా ముందడుగు వేయలేకపోతున్నారు. కేసు దర్యాప్తు ప్రారంభించిన తర్వాత సీబీఐ అధికారులు ఆయేష మీరా సమాధిని తవ్వించి మరోసారి పోస్ట్ మార్టం నిర్వహించారు. సాక్షుల విచారణను సీబీఐ పూర్తి చేసింది. నేరస్తులెవరో ఇంత వరకూ గుర్తించలేదని తెలుస్తోంది.

# షౌకత్ గ్యారేజ్

## ఇచ్చట అన్ని రిపేర్లు చేయబడును




**జయభేరి :**

చేతిలో రూపాయి లేకున్నా.. కష్టపడేతత్వం, ఏదైనా చేయాలనే బలమైన కోరిక ఉంటే సాధించలేనిది ఏదీ అంటూ ఉండదు. అందుకు ఉదాహరణే సయ్యద్ శౌకత్. 12వ వయసులోనే తండ్రి చనిపోయినా, కుటుంబ బాధ్యతలు వెంబడించినా అధైర్యపడకుండా ముందుకు సాగాడు. పుస్తకాలతో కుస్తీ పట్టాల్సిన చేతులతోనే పాన, స్క్రూ డ్రైవర్ చేతపట్టి బతుకు బండిని సమర్థవంతంగా నడిపించాడు. అనుకోకుండా మెకానిక్ ఫీల్డ్ లోకి అడుగుపెట్టి అందరి చేత శభాష్‌అనిపించుకుంటున్నాడు. తనతాంటివారికి చేయూత అందిస్తున్న షౌకత్ గురించి తెలుసుకుంటే ఎవ్వరైనా సలాం కొట్టాల్సిందే..



**పేపర్ బాయ్ గా పనిచేసి**

ఎదిగే వయసులోనే తండ్రి చనిపోతే ఆ బాధలు ఎలా ఉంటాయో చెప్పడం కష్టం. హైదరాబాద్ లోని బంజారాహిల్స్ కు చెందిన శౌకత్ కూడా అలాంటి కష్టాలే పడ్డాడు. శౌకత్ తండ్రి ఐడీపీఎల్ లో ఉద్యోగం. అయితే 12వ వయసులోనే అనారోగ్య సమస్య వల్ల చనిపోవడంతో కుటుంబ బాధ్యతలు షౌకత్ మీద పడ్డాయి. ఒకవైపు కుటుంబానికి అండగా నిలబడేందుకు పేపర్ బాయ్ గా పనిచేశాడు. ఆ డబ్బులు సరిపోకపోవడంతో ఇంటింటికి పాలు కూడా వేశాడు. తాను చదువుకుంటూనే తన తమ్ముడి బాధ్యతలు కూడా తీసుకున్నాడు. మొదట టీవీ మెకానిక్ గా పనిచేసిన షౌకత్ బంధువుల సలహాతో మెకానిక్ ఫీల్డ్ లోకి ఎంటర్ అయ్యాడు.


**అన్ని కార్లు రిపేర్**

ఆల్టో కారు నుంచి బీఎండబ్ల్యూ వరకు అన్ని కార్లును రిపేర్ చేస్తాడు శౌకత్. బిజినెస్ ఎక్కువ కావడంతో 5 మంది యువకులకు పని కల్పించాడు. డేంటింగ్, పెయింటింగ్, మెకానికల్ వర్క్స్, ఏసీ ఫిట్టింగ్ ఇలా రకాల సౌకర్యాలు అందిస్తుండటంతో కస్టమర్స్ క్యూ కడుతున్నారు.. ఇప్పుడు బంజారాహిల్స్ లో బెస్ట్ గ్యారేజ్ ఏదైనా ఉందంటే షౌకత్ గ్యారేజ్ మాత్రమే. సామాన్యుల నుంచి సెలబ్రిటీ వరకు శౌకత్ గ్యారేజీలో తమ కార్లను రిపేర్ కు తీసుకొస్తుంటారు. పెద్ద పెద షోరూం కంటే మంచి సర్వీస్ ఇవ్వడంతో శౌకత్ గ్యారేజ్ నిత్యం సందడిగా కనిపిస్తుంటుంది. మున్ముందు కూడా ఎలక్ట్రానిక్ వెహికల్స్ కు రిపేర్ చేసేందుకు స్కిల్స్ నేర్చుకుంటున్నాడు శౌకత్.

...బాలు జాజాల

**నేర్చుకున్నవాళ్లకు నేర్చుకున్నంతా**
**-ఇసాక్, వర్కర్**

నేను ఫస్ట్ ఢిల్లీ షోరూంలో పనిచేశాను. కానీ అక్కడ ఒకే రకమైన కార్లు ఉండేవి. దాంతో పని కూడా తక్కువగా ఉండేది. కానీ షౌకత్ దగ్గర చేరడం వల్ల అన్ని రకాలను కార్లను రిపేర్ చేయడం నేర్చుకున్నా.. నాది బిహార్ అయినా ఇక్కడ పనిచేయడమే నాకు ఇష్టం.



### మొదటి సంపాదన 500

శౌకత్ ఓ కార్లు షోరూంలో పనికి కుదరడంతో 500 మాత్రమే జీతం వచ్చేది. ఆ డబ్బుతోనే ఒకవైపు చదువుకుంటూ మరో వైపు కుటుంబాన్ని పోశించేవాడు. అలా మూడేళ్ల ఓ షోరూంలో పనిచేసి కార్ మెకానిక్ పై పూర్తి పట్టు సాధించాడు. ఇక తానే స్వయంగా ఏదైనా గ్యారేజ్ పెట్టుకోవాలని నిర్ణయించుకున్నాడు. అమిర్ పేటలో ఓ వీధిలో చిన్నపాటి స్థలంలో గ్యారేజ్ పెట్టాడు. షాపు పెట్టిన 15 రోజులకు తర్వాత ఓ కారు రిపేర్ కు వచ్చింది. ఏదైనా ఫీల్డ్ లో రాణించాలంటే క్వాలిటీ తో పాటు కస్టమర్లతో మర్యాద పూర్వకంగా నడుచుకోవాలి. శౌకత్ కూడా ఇలానే వ్యవహరించేవాడు. షౌకత్ పనితీరు, మాటతీరు కస్టమర్స్ కు నచ్చి క్యూ కట్టడంతో ఒక్కసారిగా బిజీగా అయ్యాడు. అయితే అమిర్ పేటలో షాపు చిన్నదిగా ఉండటంతో బంజారాహిల్స్ తో ప్రధాన రహదారిపై గ్యారేజ్ ఏర్పాటు చేశాడు. 2001లో మొదలైన ప్రయాణం నేటికి సక్సెస ఫుల్ గా సాగుతుంది.



# జిల్లా ఎస్సీ ఎస్టీ కోర్ట్ పి పి గా పవన్ కుమార్

**జయభేరి, కరీంనగర్ :**

కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఎస్సీ ఎస్టీ కోర్టు పీపీ గా తుమికి పవన్ కుమార్ ను కొనసాగిస్తూ ప్రాసిక్యూషన్ డైరెక్టర్ వైజయంతి ఉత్తర్వులు జారీచేశారు. సిరిసిల్ల జిల్లా ఫస్ట్ అడిషనల్ జిల్లా కోర్టు పీపీ గా పనిచేస్తున్న పవన్ కుమార్ పదవీ కాలం గత నెల లో ముగియడంతో, ఇంచార్జీ పీపీ గా అసిస్టెంట్ సెషన్స్ కోర్టు పీపీ గడ్డం లక్ష్మణ్ ను నియమించారు. అయితే పవన్ కుమార్ పదవీ కాలాన్ని పొడిగిస్తూ సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేయడంతో తిరిగి పవన్ కుమార్ ను సిరిసిల్ల జిల్లా ఫస్ట్ అడిషనల్ జిల్లా కోర్టు పీపీ తో పాటు ఎస్సీ ఎస్టీ కోర్టు పీపీ గా నియమిస్త డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ ఉత్తర్వులు జారీ చేశారు.



# టూలెట్ బోర్డుతో 4 లక్షల 35 వేలు పోగొట్టుకున్న ఇంటి యజమాని!

**జయభేరి, విజయవాడ :**

మైండ్ బ్లాక్ అయ్యే విధంగా ప్రజలను మోసం చేయడం లో సైబర్ నేరగాళ్ల కొత్త ఎత్తులు.. టూలెట్ బోర్డుతో 4 లక్షల 35 వేలు పోగొట్టుకున్న ఇంటి యజమాని! ఎలాగంటే. ఈ మధ్య కాలంలో సైబర్ నేరగాళ్ళు కొత్త రకం మోసాలకు పాల్పడుతున్నారు. ఇలా కూడా మోసం చేస్తారా అనిపించేలా రకరకాల మార్గాల్లో పబ్లిక్ కు టోకరా పెట్టి వారి ఖాతాలకు చిల్లు పెడుతున్నారు. ఇక తాజాగా విజయవాడలో olxలో ఇళ్ళు అద్దెకు ఇవ్వబడును అంటూ టూలేట్ బోర్డు పెట్టిన ఓ ఇంటి యజమాని నుండి ఏకంగా 4 లక్షల 35 వేలు దోచేశారు ఎలానో మీరే చుడండి. విజయవాడలోని కానూరుకు చెందిన సత్యనారాయణ తనకున్న ఫ్లాట్ ను అద్దెకు ఇవ్వాలని నిర్ణనించుకుని ఐజీ గా ఉంటుందని olxలో ఇళ్ళు అద్దెకు ఇవ్వబడును అంటూ టూ లెట్ బోర్డు పెట్టాడు. టూ లెట్ బోర్డు పెట్టిన కొద్దీ రోజులకే నేను ఆర్మీ ఆఫీసర్ ను అంటూ ఓ వ్యక్తి ఫోన్ చేసాడు. ఇళ్ళు అద్దెకు కావాలంటూ ఫోన్ చేసి ఇళ్ళు ఫోటో లు పెట్టమన్నాడు అది నమ్మిన ఇంటి యజమాని వెంటనే ఫోటోలు తీసి అతనికి పెట్టాడు. ఇళ్ళు నచ్చింది అద్దెకు వస్తా అడ్వాన్స్ ఇస్తా అంటూ యజమాని అకౌంట్ నే హ్యాక్ చేసి అతని అకౌంట్ నే కాళీ చేసాడు. అడ్వాన్స్ డబ్బులు వెయ్యటానికి అకౌంట్ నంబర్ లేదని చెప్పటంతో ఫోన్ పే ఓపెన్ చెయ్యమని చెప్పాడు. ఆలా ఫోన్ పే ఓపెన్ చేసిన కొద్ది సేపటికి అకౌంట్ లో ఉన్న డబ్బు మొత్తం కాళీ అయింది. ఎలాంటి ఓటీపీ చెప్పకుండా డిటైల్స్ ఇవ్వకుండా డబ్బులు పోవటంతో పోలీసులని ఆశ్రయించాడు. దీనిపై కేస్ నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు...!!

# భవిష్యత్తుకు గ్యారెంటీ మెనిఫెస్టో కరపత్రాలు

**జయభేరి, బాపట్ల :**

బాపట్ల నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి తెలుగుదేశం పార్టీని చేరువ చేయడమే లక్ష్యంగా బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ శ్రీ వేగేశన నరేంద్ర వర్మ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటికి తెలుగుదేశం, మీ మాట నా బాట కార్యక్రమం లో భాగంగా నేడు బాపట్ల పట్టణం లోని 1వ వార్డ్,బేతని కాలనీ నందు నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ విధానాలను వివరిస్తూ మహిళలకు ప్రాధాన్యత ను ఇస్తూ వారికి చీర, నిత్యావసర వస్తువులు తెచ్చుకునే సంచి, తన గురుంచి తెలియజేసే కరపత్రాన్ని అందజేసి ఆశీర్వదించమని కోరారు. ప్రజా వేదిక నిర్వహించి కాలనీ పెద్దలు, ప్రజల ద్వారా ఆ వార్డులో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకుని, తేలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారెంటీ మెనిఫెస్టో కరపత్రాలు అందించి పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేయబోయే పథకాల గురించి వివరించి, వారి కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేసుకుని బాబు ష్యురిటీ భవిష్యత్తు గ్యారెంటీ బాండ్ పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన నరేంద్ర వర్మ మాట్లాడుతూ... ప్రజాసేవే పరమావధిగా వేగేశన ఫౌండేషన్ స్థాపించి ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలు చేపడుతున్న నేను బాపట్ల నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ గా రాబోయే ఎన్నికల్లో పోటీ చేస్తున్నాను. అడబిడ్డలను నా తోబుట్టువుగా భావించి ఇలా పసుపు కుంకుమ ఇచ్చి మీ ఆశీస్సులు కోసం వచ్చాను.. నన్ను ఆశీర్వదించి ఆదరిస్తారని ఆశిస్తున్నాను. తెలుగుదేశం ప్రభుత్వం దళితుల అభివృద్ధి సంక్షేమం కోసం విశేష కృషి చేస్తే, ఆ దళితుల ఓట్లతో గద్దెనెక్కిన జగన్మోహన్ రెడ్డి టీడీపీ అమలు చేసిన అనేక సంక్షేమ పథకాలు నిలిపేసి ఆ దళితులకు తీరని ద్రోహం చేశారు. ఎస్సి, ఎస్టీ కార్పొరేషన్ల ద్వారా దళితులకు సబ్సిడీ మీద రుణాలు, వారి జీవనోపాధి కోసం వాహన రుణాలు, వ్యాపారం కోసం లోన్లు మంజూరు చేసిన ఏకైక పార్టీ తెలుగుదేశం మాత్రమే. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు దళిత వాడ లలో సీసీ రోడ్లు, మంచినీటి సరఫరా కొరకు పైప్ లైన్ లు, వారి అవసరాల కోసం అంబేద్కర్ భవన్ నిర్మిస్తే ఈ ప్రభుత్వం ఆ భవనం నిర్వహణకు నిధులు ఇవ్వక మూలన పడేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ఈ ప్రభుత్వం నిలిపేసిన అన్ని పథకాలు పునరుద్ధరించడంతో పాటు దళిత జాతి అభివృద్ధి కోసం మరిన్ని పథకాలు, రాజకీయ అవకాశాలు కల్పిస్తాం. బాబు ష్యురిటీ భవిష్యత్తు గ్యారెంటీ పేరుతో తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం నుండి వచ్చిన పత్రాలలో కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేసి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే వారి కుటుంబాలకు అందే సంక్షేమ లబ్ది వివరాలను తెలియజేసారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే బాపట్ల పట్టణాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేసి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దే బాధ్యత తనదని నరేంద్ర వర్మ గారు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాత జయప్రకాష్ నారాయణ, పట్టణ పార్టీ అధ్యక్షులు గొలపాల శ్రీనివాసరావు, వార్డ్ ప్రెసిడెంట్ సోముల ప్రసాద్, నాయకులు కావూరి శ్రీనివాసరెడ్డి, ఫరీద్ మస్తాన్, మందపాటి ఆంద్రేయ, బొడ్డు గోవిందు, కాలింత దిలీప్,పరిశా రమేష్ గౌడ,కొల్లూరి వెంకట్రావు, సూరగాని శేఖర్, ధారా అశోక్, అంకాల శ్రీను, కుట్టుబోయిన రమేష్ బాబు, రావుల వీరు బ్రంహం, మద్దాల ముసలయ్య, సూరగాని మురళి, తాహేర్, జోషి, యోనయోసోబు, మహిళా నాయకులు పల్లం సరోజిని, సుజాత, రాణి,వేమవరపు సుజాత, రుక్మిణి, నవనితం, రమాదేవి, రజనీ, మరియమ్మ, లక్ష్మి, కుమారి తదితరులు పాల్గొన్నారు.



## భారత్ జోడోయాత్ర స్ఫూర్తి వెల్లివిరియాలంటే..

# కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలి

**జయభేరి, మేడ్చల్ :**

భారతదేశంలో మతోన్మాద బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి దేశంలోని కులాలు, మతాలు, వర్గాల మధ్య చిచ్చులు పెట్టి వారి పబ్బం గడుపుకుంటూ దేశ సార్వభౌమత్యాన్ని విచ్చిన్నం చేసి, ప్రజలను విడదీసి పరిపాలిస్తున్న దుర్నీతిని ఎండగడుతూ ఏఐసీసీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ భారత దేశంలోని అన్ని కులాలు, మతాలు, వర్గాలు, వివిధ జాతులు కలసికట్టుగా ఉండి చక్కటి మతసామరస్యంతో, సోదర భావంతో దేశంలోని ప్రజలందరూ కలిసిమెలసి జీవించాలనే ఉద్దేశంతో కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు భారత్ జోడోయాత్రను చేపట్టి, ప్రజలలో చైతన్యం నింపి ప్రజలందరినీ ఏకతాటిపై నిలిపి దిగ్విజయవంతంగా పాదయాత్రను పూర్తి చేశారు. వారి పాదయాత్ర మొదలుపెట్టి నేటికీ సరిగ్గా ఒక సంవత్సరం పూర్తి అవుతున్న శుభ సందర్భంగా వారి స్ఫూర్తితో దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఏఐసిసి ఆదేశాలు, టీపీసీసీ పిలుపుమేరకు ఈరోజు దేశవ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలలో సద్భావన ర్యాలీ లు నిర్వహించడం జరిగింది. మేడ్చల్ నియోజకవర్గంలో నియోజకవర్గ కేంద్రమైన మేడ్చల్ పట్టణంలో టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మేడ్చల్ పట్టణంలోని శ్రీమతి ఇందిరా గాంధీ విగ్రహం నుండి వివేకానంద విగ్రహం మీదుగా మేడ్చల్ పట్టణంలోని మెయిన్ రోడ్డులో ర్యాలీ నిర్వహించి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ కొనసాగించి మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా హరి వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ... రాహుల్ గాంధీ ఇచ్చిన స్ఫూర్తితో దేశంలోని అన్ని వర్గాలను ఏకతాటిపైకి తీసుకువచ్చి అందరమూ కలిసిమెలిసి జీవించాలనే కాంక్షను రగిల్చి, భారతదేశమంటేనే అన్ని కులాలు, మతాలు వర్గాల సమూహం అని ప్రజలందరికీ తెలియజెప్పాలని, ఈ కాంక్ష నెరవేరాలంటే దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మాత్రమే అధికారంలోకి రావాలనే సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ నాయకులందరూ కృషిచేయాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ ర్యాలీలో మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షులు సింగరేణి పోచయ్య, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ అధ్యక్షులు గువ్వ రవి ముదిరాజ్, మేడ్చల్, తూంకుంట, శామీర్ పేట, దమ్మాయిగూడ, నాగారం అధ్యక్షులు, మేడ్చల్ మున్సిపల్ సమన్వయ కమిటీ కన్వీనర్లు, జవహర్ నగర్, గుండ్ల పోచంపల్లి, దమ్మాయిగూడ మున్సిపల్స్ వర్కింగ్ ప్రెసిడెంట్ లు గోమారం రమణారెడ్డి, భీమిడి జైపాల్ రెడ్డి, వై యస్ గౌడ్, ముప్పా రామారావు, ముప్పు శ్రీనివాస్ రెడ్డి, భూషణం, బండి శ్రీనివాస్ గౌడ్, నరిశెట్టి కిరణ్ కుమార్, సామల శ్రీనివాసరెడ్డి, నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు అనుబంధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



జయభేరి సినిమా





# ఉస్తాద్ భగత్ సింగ్ ప్రారంభం

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, హరీష్ శంకర్ సక్సెస్ ఫుల్ కాంబినేషన్ లో వస్తున్న క్రేజీ ప్రాజెక్ట్ 'ఉస్తాద్ భగత్ సింగ్' మాస్ ని మెప్పించే బిగ్గెస్ట్ మాస్ యాక్షన్ ఎంటర్ టైనర్ గా ఉండబోతోంది. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్‌లు ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్న ఈ చిత్రంలో కథానాయకుడు ఉపయోగించే ఆయుధాలన్నింటినీ రివీల్ చేస్తూ ఇటీవల దర్శకుడు హరీష్ శంకర్ పోస్టర్‌ను షేర్ చేశారు.

పవన్ కళ్యాణ్ షూట్‌లో జాయిన్ అయ్యారు. కొత్త షెడ్యూల్ మాసీవ్ యాక్షన్ సీక్వెన్స్‌తో ప్రారంభమవుతుంది. ఈ సందర్భంగా మేకర్స్ సరికొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. పవన్ కళ్యాణ్ ఖాకీ డ్రెస్‌లో షేడ్స్‌తో స్టైలిష్‌గా కనిపిస్తున్నారు. ఈ షెడ్యూల్ కోసం ప్రొడక్షన్ డిజైనర్ ఆనంద్ సాయి అండ్ టీమ్ మాసీవ్ సెట్‌ని రూపొందించారు.మాస్ పల్స్ తెలిసిన దర్శకుడు హరీష్ శంకర్ మరోసారి మాస్‌ను మెప్పించే సబ్జెక్ట్‌ను ఎంచుకున్నారు. పవన్ కళ్యాణ్‌ను మునుపెన్నడూ చూడని మాస్ అవతార్‌లో టెర్రిఫిక్ పోలీస్ ఆఫీసర్‌గా ప్రెజెంట్ చేస్తున్నారు.

ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్న ఈ సినిమాలో పవన్ సరసన శ్రీలీల నటిస్తోంది. ప్రముఖ సాంకేతిక నిపుణులు ఈ చిత్రానికి పని చేస్తున్నారు. అయనంక బోస్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతాన్ని సమకూరుస్తున్నారు. ఎడిటింగ్ ఛోటా కె ప్రసాద్. స్టంట్ డైరెక్టర్ ద్వయం రామ్‌లక్ష్మణ్ మాస్టర్స్ యాక్షన్ కొరియోగ్రఫీ చేస్తున్నారు. తారాగణం: పవన్ కళ్యాణ్, శ్రీలీల, అశుతోష్‌రానా, నవాబ్ షా, కేజీఎఫ్ ఫేమ్ అవినాష్, గౌతమి, నర్రా శ్రీను, నాగ మహేష్, టెంపర్ వంశీ



# తిరగబడరసామీ.. చాలా బాగుందే

యంగ్ అండ్ ప్రామెసింగ్ హీరో రాజ్ తరుణ్, మాల్వీ మల్హోత్రా, మన్నారా చోప్రా, హీరో హీరోయిన్ గా సక్సెస్ ఫుల్ డైరెక్టర్ ఎ ఎస్ రవికుమార్ చౌదరి దర్శకత్వంలో రూపొందుతున్న హోల్సమ్ ఎంటర్‌టైనర్ 'తిరగబడరసామీ'. సురక్ష్ ఎంటర్‌టైన్‌మెంట్ మీడియా బ్యానర్ పై మల్కాపురం శివకుమార్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మేకర్స్ ఇదివరకే విడుదల చేసిన ఈ సినిమా ఫస్ట్ లుక్, టీజర్ పాజిటివ్ బజ్ ను క్రియేట్ చేశాయి. ఇప్పుడు తిరగబడరసామీ మ్యూజికల్ జర్నీ మొదలైయింది. ఈ చిత్రంలోని 'చాల బాగుందే' పాటని విడుదల చేశారు మేకర్స్. మనసుని హత్తుకునే హార్ట్ ఫుల్ లైవ్లీ మెలోడీగా ఈ పాటని కంపోజ్ చేశారు జెబి.చైతు సత్సంగి, లిప్సిక ఈ పాటని మ్యాజికల్ గా పాడారు. శ్రీమణి అందించిన సాహిత్యం మరో ఆకర్షణగా నిలిచింది. ఈ పాటలో లీడ్ పెయిర్ కెమిస్ట్రీ బ్యూటీఫుల్ అండ్ లవ్లీగా వుంది. ఈ చిత్రానికి జవహర్ రెడ్డి కెమరా మెన్ గా పని చేస్తున్నారు.

# స్వయంభూ కోసం కఠిన శిక్షణ

హీరో నిఖిల్ సిద్ధార్థ సినిమాల కోసం తన బెస్ట్ ఇవ్వడానికి ప్రయత్నిస్తారు. కంఫర్ట్ జోన్ లో కాకుండా ఛాలెంజింగ్ పాత్రలను పోషించడానికి ఇష్టపడతారు. నిఖిల్ తన నెక్స్ట్ పాన్ ఇండియా చిత్రం 'స్వయంభూ' కోసం కఠినమైన శిక్షణను పొందబోతున్నారు. యుద్ధం నేపథ్యంలో వుండే చిత్రాల కోసం ఒక నటుడు పూర్తి ప్రొఫెషనల్‌గా ఉండాలి. అన్నిరకాల పోరాట నైపుణ్యాన్ని నేర్చుకోవాలి. 'స్వయంభూ' లో ఒక యోధునిగా కనిపించడానికి నిఖిల్ ఒక నెల రోజుల పాటు కఠినమైన శిక్షణ కోసం వియత్నాం వెళ్లారు. ఆయుధాలు, మార్షల్ ఆర్ట్స్, గుర్రపు స్వారీలో శిక్షణ తీసుకుంటున్నారు నిఖిల్. సైగాన్‌లోని కొంతమంది బిగ్గెస్ట్ స్టంట్ మాస్టర్‌లు, టీమ్స్.. యూనిట్లో భాగంగా వుండి, స్వయంభూ యాక్షన్ సీక్వెన్స్‌ల కోసం నిఖిల్ కి శిక్షణ ఇస్తారు.అలాగే నిఖిల్ ఫిజికల్ మేకోవర్ కూడా అవుతున్నారు. ఫస్ట్ లుక్ పోస్టర్ లో ఒక లెజెండరీ యోధుడిగా కనిపించారు. ఇప్పటి వరకు నిఖిల్‌కి ఇది చాలా ఛాలెంజింగ్ రోల్. భరత్ కృష్ణమాచారి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. నిఖిల్‌కు ఇది మైల్ స్టోన్ 20 వ చిత్రం, తన కెరీర్ లో మోస్ట్ ఎక్స్ పెన్సివ్ మూవీ. ఠాగూర్ మధు సమర్పణలో పిక్సెల్ స్టూడియోస్ పతాకంపై భువన్, శ్రీకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'స్వయంభూ' అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో రూపొందిస్తున్నారు. రవి బస్రూర్ సంగీతం సమకూరుస్తుండగా, మనోజ్ పరమహంస సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ఎం ప్రభాహరన్ ప్రొడక్షన్ డిజైనర్ గా వ్యవహరిస్తున్న ఈ చిత్రానికి వాసుదేవ్ మునెప్పగారి డైలాగ్స్ అందిస్తున్నారు.




# రుద్రంకోట.. గ్రాండ్ విడుదల

సీనియర్ నటి జయలలిత సమర్పకులుగా వ్యవహరిస్తూ ఓ కీలక పాత్రలో నటిస్తున్న చిత్రం `రుద్రంకోట`. ఏఆర్ కె విజువల్స్ పతాకంపై రాము కోన దర్శకత్వంలో అనిల్ ఆర్కా కండవల్లి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అనిల్, విభీష, రియా హీరో హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఇటీవల సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం సెప్టెంబర్ 22న స్క్రీన్ మాక్స్ పిక్చర్స్ సంస్థ ద్వారా వరల్డ్ వైడ్ గా గ్రాండ్ గా విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా హీరో, నిర్మాత అనిల్ ఆర్క కండవల్లి మాట్లాడుతూ...``శ్మశాన వాటికలో పెరిగి పెద్దైన ఓ యుకుడి ప్రేమకథా చిత్రమిది. భద్రాచలం దగ్గర రుద్రంకోట అనే ఊరి నేపథ్యంలో కథ నడుస్తుంది. ఇప్పటి వరకు ఎవరూ చూపించని అంశాలను మా చిత్రంలో చూపిస్తున్నాము. ఇందులో అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునే అంశాలుంటాయి. సీనియర్ నటి జయలలిత గారు సమర్పకులుగా వ్యవహరిస్తూ ఈ చిత్రంలో ఓ కీలక పాత్రలో నటించారు. ప్రముఖ సంగీత దర్శకులు కోటి గారు మా చిత్రానికి అద్భుతమైన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందించారు. సుభాష్ ఆనంద్ అందించిన రెండు పాటలు ఇప్పటికే విడుదలై ప్రజాదరణ పొందాయి. ఇటీవల సెన్సార్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. సెన్సార్ ప్రముఖులు యుబైఏ సర్టిఫికెట్ తో పాటు సినిమా బావుందంటూ ప్రశంసించారు. మా సినిమా నచ్చడంతో స్క్రీన్ మాక్స్ పిక్చర్స్ వారు విడుదల చేయడానికి ముందుకొచ్చారు. సెప్టెంబర్ 22న వరల్డ్ వైడ్ గా సినిమాను గ్రాండ్ గా విడుదల చేయనున్నాం``అన్నారు. సీనియర్ నటి జయలలిత, ఆలేఖ్య, బాచి, రమ్య తదితరులు నటిస్తోన్న ఈ చిత్రానికి డిఓపీః ఆదిమల్ల సంజీవ్; సంగీతంః సుభాష్ ఆనంద్, నిరంజన్; ఎడిటర్ః ఆవుల వెంకటేష్; కొరియెగ్రఫీః కీర్తి శేషులు శివశంకర్ మాస్టర్, సుచిత్ర చంద్రబోస్; ఫైట్స్ః జాషువా; డైలాగ్స్ః రంగ; లిరిక్స్ః సాగర్; డిజైనర్ః వివా రెడ్డి; పీఆర్ ఓః చంద్ర వట్టికూటి, మోహన్ తుమ్మల, జీకే మీడియా; నిర్మాతః అనిల్ ఆర్కా కండవల్లి; స్టోరిస్క్రీన్ ప్లేదర్శకత్వంః రాము కోన.



# రామన్న యూత్ ట్రైలర్

టాలెంటెడ్ యంగ్ యాక్టర్ అభయ్ నవీన్ హీరోగా నటిస్తూ దర్శకత్వం వహించిన సినిమా "రామన్న యూత్". ఎంటర్ టైనింగ్ పొలిటికల్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని ఫైర్ ఫ్లై ఆర్ట్స్ సంస్థ నిర్మించింది. "రామన్న యూత్" సినిమా ఈ నెల 15న విడుదలకు సిద్ధమవుతోంది. తాజాగా ఈ చిత్ర ట్రైలర్ ను హీరో సిద్ధార్థ్ విడుదల చేశారు. విలేజ్ బ్యాక్ డ్రాప్ లో రూపొందించిన "రామన్న యూత్" సినిమా ట్రైలర్ బాగుందన్న హీరో సిద్ధార్థ్ ..మూవీ టీమ్ కు బెస్ట్ విశెస్ తెలిపారు. ఈ సందర్భంగా హీరో సిద్దార్థ మాట్లాడుతూ "రామన్న యూత్" టైటిల్ క్యాచీగా ఉంది. అభయ్ నా ఫేవరేట్ యంగ్ యాక్టర్. తరుణ్ భాస్కర్ షార్ట్ ఫిలింలో అభయ్ యాక్టింగ్ నన్ను బాగా ఆకట్టుకుంది. తర్వాత నా చిన్నా సినిమాలో ఓ కీ రోల్ అభయ్ చేశాడు. ట్రైలర్ చూశాను ఫన్ ఉంది. అలాగే ఫన్ వెనక ఒక ఎమోషన్ ఉంది. ఎక్కడైనా యూత్ గెలవాలి. థియేటర్ లోనూ రామన్న యూత్ గెలవాలి. నేను థియేటర్ లో ఈ సినిమా చూస్తా. మిమ్మల్ని చూడమని కోరుతున్నా. ఎందుకంటే నేను ఇలా చిన్నవాడిగా ఇండస్ట్రీకి వచ్చాను. హీరో, దర్శకుడు అభయ్ నవీన్ మాట్లాడుతూ మా సినిమా ట్రైలర్ విడుదల చేసిన హీరో సిద్ధార్థ్ కి కృతజ్ఞతలు. విలేజ్ బ్యాక్ డ్రాప్ లో సాగే పొలిటికల్ ఎంటర్ టైనర్ ఇది. ఈ నెల 15న "రామన్న యూత్" చిత్రాన్ని మీ ముందుకు తీసుకొస్తున్నాం. ట్రైలర్ లాగే సినిమా కూడా మీకు నచ్చుతుందని ఆశిస్తున్నాం అన్నారు.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com